


హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.130	200	220
సూర్యాపేట	రూ.105	170	200
నల్లగొండ	రూ.110	180	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.0 । కనిష్ఠం 21.0

నేను మంత్రి కోమటిరెడ్డిని..

విజేతలతో ఫోన్‌లో ఉల్లాసంగా సంభాషణ

హలో.. నేను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మాట్లాడుతున్నా.. మీకు ఉగాది సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' తరఫున బహుమతి ఇవ్వాలని అనుకుంటున్నా.. అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డ్రా విజేతలతో ఫోన్‌లో మాట్లాడి ఉత్సాహపరిచారు. నల్లగొండ యూనిట్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు డ్రా తీసిన అనంతరం విజేతలకు మంత్రి ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపి సరదాగా సంభాషించి వారిని సంతోషపరిచారు. ప్రథమ బహుమతి విజేతకు మోటార్ బైక్, ద్వితీయ బహుమతి 185 లీటర్ల ఫ్రిడ్జ్, తృతీయ బహుమతి 32 అంగుళాల టీవీని 'ఆంధ్రజ్యోతి' తరఫున అందిస్తామని చెప్పి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బహుమతులను కూడా తానే స్వయంగా అందజేస్తానని అన్నారు.



విజేతతో ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి

నిర్భయంగా..
ఉన్నది ఉన్నట్లుగా..
అదీ ఆంధ్రజ్యోతి స్పెషల్

విజేతలు వీరే..

ప్రథమ బహుమతి : చిలుగూరి కార్తీక్, సూర్యాపేట జిల్లా
ద్వితీయ బహుమతి : చిలువేరు వెంకటేశం, చిలుకూరు
తృతీయ బహుమతి : పోనుగోటి శంకరరావు, నల్లగొండ



డ్రా తీస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి, పక్కన బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్‌రావు

కన్సొలేషన్ బహుమతుల విజేతలు 7లో..

- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పత్రిక అగ్రస్థానంలో నిలవాలి
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- ఘనంగా 'ఆంధ్రజ్యోతి' కార్ అండ్ బైక్ రేస్ యూనిట్ డ్రా

నల్లగొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): భయం లేకుండా, ప్రజా సమస్యలే ఎజెండాగా 'ఆంధ్రజ్యోతి' పత్రిక ముందుకు సాగుతోందని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్రస్థానానికి చేరుకోవాలని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వంలో, ప్రతిపక్షంలో ఎవరు న్నా భయపడకుండా వెనకడుగు వేయకుండా, ఉన్నది ఉన్నట్లు రాయడం 'ఆంధ్రజ్యోతి' స్పెషల్ అని కొనియాడారు. 22వ వార్షికోత్సవ పురస్కారంలో భాగంగా సోమవారం నల్లగొండ 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో కార్ అండ్ బైక్ రేస్ డ్రా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు డ్రా తీసి విజేతలు కార్తీక్, వెంకటేశం, శంకర్‌రావుకు ఫోన్‌ద్వారా మంత్రి సమాచారం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ దినపత్రికగా వెలుగొందుతూ అత్యధిక సర్క్యులేషన్‌తో ప్రజల ఆదరాభిమానాలను చూరగొనడం సంతోషకరమన్నారు. ప్రతి ఏటా అక్కా, చెల్లెమ్మలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించడంతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పాఠకులకు కోటి రూపాయల బహుమతులు అందజేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొంటూ 'ఆంధ్రజ్యోతి' ఎండీ రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. కార్ అండ్ బైక్ రేస్ కార్యక్రమాన్ని సర్క్యులేషన్‌లో భాగంగా డ్రా ద్వారా పాఠకులకు బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. త్వరలోనే సిల్వర్ జూబ్లీ ఉత్సవాలతో, డైమండ్ ఉత్సవాలు నిర్వహించుకుని 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక ఇదేవిధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 'ఆంధ్రజ్యోతి' నల్లగొండ బ్రాంచ్ మేనేజర్ దాసరి చంద్రశేఖర్‌రావు, బ్యూరో ఇన్‌చార్జి చల్లా సాంబశివారెడ్డి, డిప్యూటీ మేనేజర్ ఆందోజు కృష్ణమాచారి, కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివా‌స్‌రెడ్డి, ఏసీఎం ఉన్నం భాస్కర్‌రావు, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ కుర్రె రవికుమార్, నల్లగొండ పీసీ ఇన్‌చార్జి పులిమామిడి మహేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ఆర్జాలబావిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, తిప్పర్తి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలులో జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, తిప్పర్తి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం సన్నధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. సన్నధాన్యానికి ఇస్తున్న రూ.500 బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యాసంగిలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, ధాన్యం రాకను బట్టి అవసరమైతే మరిన్ని కేంద్రాలు పెంచుతామన్నారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉగాదిన హుజూర్‌నగర్‌లో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయ సముద్రం ద్వారా ఎల్లారెడ్డి గూడెం వరకు సాగునీరు అందిస్తున్నామని శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా ఏఎమ్మార్పీ నుంచి నీరు తీసుకురానున్నామని తెలిపారు. బ్రాహ్మణవెల్లెంల పూర్తిచేసి మర్రిగూడెం చెరువుకు నీరిస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, గత ఏడాది సన్న ధాన్యం 45వేల మెట్రిక్ టన్నులు సేకరించగా, రైతులకు రూ.22కోట్లు బోనస్‌గా చెల్లించామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి హరీష్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, డీసీవో పత్యా నాయక్, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, జేడీఏ శ్రవణ్‌కుమార్, ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, నాగరత్నంరాజు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:34 (మంగళవారం సాయంత్రం)
సహర్: 4:54 (బుధవారం ఉదయం)

పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి



ఆలయంలో పూజల్లో పాల్గొన్న సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి

తిరుమలగిరి(సాగర్), మార్చి 24(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా వచ్చే పండుగలను, జాతరలను ప్రశాంత వాతావరణంలో కులమతాలకు అతీతంగా నిర్వహించుకోవాలని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని బోయగూడెం గ్రామంలో నిర్వహించిన యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మతల్లి, ముత్యాలమ్మ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో పర్యటించి అక్కడి వారితో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు ఇళ్లను నిర్మించాలని స్థానికులు కోరగా అర్హులైన పేదలకు గ్రామంలో ఇంటి స్థలాలను పంపిణీ చేయడంతోపాటు ఇందిరమ్మ ఇళ్లను కూడా నిర్మించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, గడ్డం సాగర్‌రెడ్డి, నెమలి శ్రీధర్‌రెడ్డి, గోదల వెంకట్‌రెడ్డి, పృథ్వీ, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మునుగోడులో నల్లగొండ-చౌటుప్పల్ ప్రధాన రహదారి వెంట మరో రోడ్డు ఉందంటూ పేర్కొన్న భూమి ఇదే

ఆంధ్రజ్యోతి పరిశీలన

- ఓ వెంచర్ కోసం లేని రోడ్డును సృష్టించారు
- రికార్డుల్లో వేర్వేరుగా నక్షాలు
- రియల్ అక్రమాలకు అధికారుల వత్తాసు!
- రూ.2కోట్ల విలువైన భూమి కబ్జాచేసిన వెంచర్ నిర్వాహకులు?
- కోర్టు ఆదేశాలు ధిక్కరించి రెండుసార్లు రిజిస్ట్రేషన్

ఇదెట్టా?

నల్లగొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): రియల్ ఎస్టేట్ వెంచర్ నిర్వాహకుల ప్రయోజనాల కోసం రోడ్డు పక్కన మరో రోడ్డును సృష్టించారు. ఒకే రోడ్డుకు ఇరువైపులా ఉన్న వెంచర్లలో ఒక వెంచర్‌కు ఒక రోడ్డే ఉన్నట్టు చూపించగా, మరో వెంచర్‌కు మాత్రం రెండు రోడ్లు ఉన్నట్టు చూపారు. వెంచర్‌కు అడ్డుగా ఉన్న 20గుంటల భూమిని వెంచర్ నిర్వాహకులు కలిపేసుకునేందుకు అవసరమైన అక్రమతతంగానికి ల్యాండ్ సర్వే విభాగం, రెవెన్యూ విభాగ అధికారులు సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. కోర్టు ఉత్తర్వులను సైతం బేఖాతరు చేస్తూ రియల్ వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేందుకు ఒకటి కాదు రెండుసార్లు ధరణిలో రిజిస్ట్రేషన్లు చేసి అడ్డగోలు వ్యవహారానికి అండగా నిలిచారు. జిల్లాలోని మునుగోడు పట్టణ శివారులో నల్లగొండ-చౌటుప్పల్ రహదారికి వెంట ఉన్న వెంచర్లు ఈ అక్రమ దందాకు తెరతీయగా, రూ.2కోట్ల పైచిలుకు విలువచేసే 20గుంటల భూమిని అక్రమంగా కాజేసేందుకు నడిపిన వ్యవహారంలో అధికారులు అక్రమార్కులకు సహకరించారని భూ బాధితులు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో అక్రమార్కుల డొంక కదులుతోంది.

వేర్వేరు వెంచర్లకు వేర్వేరుగా రికార్డులు

మునుగోడు మండల కేంద్రం శివారులో నల్లగొండ నుంచి చౌటుప్పల్‌కు వెళ్లే ప్రధాన రోడ్డుకు ఎడమవైపున సర్వేనెంబర్ 266లో 2.14 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో వేర్వేరు పట్టాదారులు ఉండగా, ఇక్కడ రియల్ వ్యాపారులు వెంచర్ చేశారు. ఇదే రోడ్డుకు కుడివైపున ఉన్న 336 సర్వేనెంబర్‌లో మరో వెంచర్ ఏర్పాటు చేశారు. వీటికి సంబంధించిన డీటీసీపీ లేఅవుట్ అనుమతుల నిమిత్తం సర్వేనెంబర్..

-మిగతా 8వ పేజీలో...

విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు

ఈ అక్రమాలతో తమకు వారసత్వంగా దక్కాల్సిన 20గుంటల భూమిని కోల్పోయామని, తమ భూమిని ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ బాధితులు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఐజీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న విజిలెన్స్ అధికారులు విచారణ నిర్వహించి బాధితులకు భూమిని అప్పగించాలని సీసీఎల్ఏను ఆదేశించారు. సీసీఎల్ఏ సూచనల మేరకు కలెక్టర్ విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చండూరు ఆర్డీవో, మునుగోడు తహసీల్దార్ ఈ భూ వ్యవహారంపై లోతుగా విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ మొత్తం తతంగంలో జిల్లా ల్యాండ్ సర్వే విభాగం అధికారులు, మునుగోడు తహసీల్దార్లుగా గతంలో పనిచేసిన అధికారుల వరుస తప్పిదాలను గుర్తించి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ నివేదిక మళ్లీ సీసీఎల్ఏ ద్వారా విజిలెన్స్‌కు చేరితే ఈ అక్రమాల్లో భాగస్వాములైన అధికారులపై, ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. మరోవైపు ఈ వెంచర్‌పై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, అక్రమాలు నిర్ధారణ జరిగితే డీటీసీపీ అనుమతులు రద్దు చేయాలని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ నుంచి జిల్లా పంచాయతీ అధికారికి సైతం ఆదేశాలు వచ్చాయి.

'ప్రజావాణి' ఫిర్యాదులను పరిష్కరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



దరఖాస్తులు తీసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. సుమారు 100 మంది సమస్యల పరిష్కారంకోసం దరఖాస్తులు అందజేశారు. ఈ దరఖాస్తుల్లో ఎప్పటిలాగే ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, పెన్షన్ మంజూరు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. 'ప్రజావాణి' దరఖాస్తులు అన్ని స్థాయిల్లో జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే స్పష్టంగా ఫిర్యాదు దారుకు తెలియజేయాలన్నారు. తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకు గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఇదివరకే ఆదేశించామని తెలిపారు. ముఖ్యంగా రంగుండ్ల తండాలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 10 మీటర్ల లోతులో వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, 10హెచ్‌పీ సోలార్ పంప్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ నల్లాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ నిర్మాణం, లైబ్రరీ, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎంఎస్ఎంఈ కింద ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డెమాన్‌స్ట్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రంగుండ్లలో చేపట్టే పనులు ఇతర గిరిజన గ్రామాల్లో చేపట్టేలా మోడల్‌గా నిలవాలన్నారు. 52 గిరిజన గ్రామాల్లో ఈ పథకాన్ని అమలు చేసే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఇన్‌చార్జి డీఆర్‌వో వై.అశోక్‌రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ పాల్గొన్నారు.

సాగర్ ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం



సాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సిబ్బందితో కాయకల్ప బృందం

నాగార్జునసాగర్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఉన్న కమలా నెహ్రూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సోమవారం కాయకల్ప బృందం సభ్యులు పరిశీలించారు. రాష్ట్రంలోని వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా, ఏరియా ఆసుపత్రులను ఈ బృందం ప్రతి ఏటా సందర్శించి పరిశీలిస్తుంది. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి, ఆసుపత్రి పరిసరాలను, పరిశుభ్రతను, నిర్వహణను సిబ్బంది విధులను తనిఖీ చేసి నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఆసుపత్రులను ఎంపిక చేసి ప్రోత్సాహకాలను అందజేస్తారు. ఆ తర్వాత జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. అందులో భాగంగా డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాయకల్ప బృందం సాగర్ ఏరియా ఆసుపత్రిని పరిశీలించింది. వారి వెంట సీఎంవో డాక్టర్ హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

'పోడు' రైతులకు రుణాలు ఇవ్వాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికి బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య, కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమాతో పాటు జాబ్‌కార్డు కలిగిన కార్మికులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ప్రతీ కుటుంబానికి రూ.12,500 ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికీ ఇవ్వలేదని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇస్తామని చెప్పి అవి కూడా ఇవ్వలేదని అన్నారు. గతంలో పోడు భూములకు బ్యాంకు రుణాలు ఇచ్చిందని, ఇప్పుడు ఆన్‌లైన్‌లో వస్తలేదని బ్యాంకు వాళ్లు తిరస్కరిస్తున్నారని అన్నారు. బ్యాంకు గైడ్‌లైన్స్ ప్రకారం పోడు భూముల్లో రైతులు పంటలు వేసుకున్నట్లు తహసీల్దార్ సర్టిఫై చేస్తే రుణాలు ఇవ్వవచ్చని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కావలి కృష్ణయ్య, శంకర్, దేవయ్య, సత్యనారాయణచారి, మోతిలాల్, సాయిలు, నగేష్, రామస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో భారీ చోరీ

రూ.27 లక్షల విలువైన బంగారం, రూ.5 లక్షల నగదు అపహరణ



చోరీ జరిగిన ఇంటిలో చిందర వందరగా పడి ఉన్న సామాగ్రి

కొండమల్లేపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లాలోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి భారీ చోరీ జరిగింది. రూ.27 లక్షల విలువైన 30 తులాల బంగారం, రూ.5 లక్షల సొత్తు చోరీకి గురైంది. ఇదిలా ఉండగా చోరీ విషయం తెలుసుకుని వెళ్లి తనిఖీ చేసిన పోలీసులకు పోయిన సొత్తుకన్నా ఎక్కువ బంగారం లభ్యమయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండమల్లేపల్లి మండలకేంద్రంలోని వాసవీబజారులో నివాసముంటున్న గుర్రం లక్ష్మీకాంతమ్మ రెండేళ్ల క్రితం తన భర్త వాసుదేవ్ చనిపోవడంతో పట్టణంలోని వినాయక్‌నగర్‌లో తన ఇద్దరు కుమారులు చంద్రశేఖర్, మహేష్‌తో కలిసి ఉంటుంది. అయితే వాసవీబజార్‌లోని తన ఇంటికి మాత్రం అడపాదడపా వచ్చి వెళ్తూ ఉండేది. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం వాసవీ బజార్‌లో ఉన్న ఇంటికి గుర్రం లక్ష్మీకాంతమ్మ, చిన్నకుమారుడు మహేష్ కలిసి వెళ్లగా ఇంటి తలుపులు విరగొట్టి ఉండడం, ఇంట్లోని సామాగ్రి చిందరవందరగా పడి ఉండడాన్ని గమనించి చోరీ జరిగినట్లు నిర్ధారించుకున్నారు. ఇదే విషయాన్ని డయల్ 100కు కాల్ చేసి వివరాలు తెలిపారు. 30 తులాల బంగారం, రూ.5లక్షల నగదు చోరీకి గురైనట్లు సమాచారం అందించాడు. దీంతో కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి తన సిబ్బందితో కలిసి చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. అనంతరం దేవరకొండ ఏఎస్పీ మౌనిక కూడా పరిశీలించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వివరాలు సేకరించారు. గుర్రం లక్ష్మీకాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంట్లో 34.5 తులాల బంగారం స్వాధీనం

దొంగతనం జరిగిన ఇంటిని తనిఖీ చేస్తున్న పోలీసులకు విస్తుపోయేలా బంగారం బయటపడింది. 34.5 తులాల బంగారం, కిలోన్నర వెండి, రూ.8.7లక్షల నగదు లభ్యమయ్యాయి. బాధితుడు డయల్-100 కాల్ చేసి చోరీ జరిగినట్లు పేర్కొన్న సొత్తు కంటే అదనంగా బంగారం, వెండి, నగదు లభ్యం కావడంతో పోలీసులు లభ్యమైన బంగారం, వెండి నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉంటే ఇంకా 10 తులాల బంగారం, రూ.5లక్షల నగదు అపహరణకు గురైనట్లు చెబుతుండటంతో చోరీ ఎంత జరిగిందనే విషయమై స్పష్టత రావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది.

ఆన్‌లైన్‌లో పార్ట్‌టైం జాబ్ పేరిట రూ.1.72 లక్షలు టోపీ

భువనగిరి రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఆన్‌లైన్‌లో పార్ట్‌టైం జాబ్ పేరిట రూ.1.72లక్షలు పోగొట్టుకున్న ఉదంతం సోమవారం వెలుగుచూసింది. భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణాజిల్లా గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామానికి చెందిన గోపాల శామల్‌రావు గత18 నెలల క్రితం బతుకుదెరువు కోసం భువనగిరి మండలంలోని రాయిగిరికి వచ్చాడు. కాగా ఈ నెల 15న పార్ట్‌టైం జాబ్ కోసం సెల్‌ఫోన్‌లోని ఓ యాప్‌ను సెలక్ట్ చేయగా ఓ లింకు వచ్చింది. ఆ లింకులో అతడి వివరాలను(షేర్ చేశాడు)పంపాడు. కాగా ఆ లింకులో మొదటగా రూ. 1000 ఫోన్ పే చేస్తే 30శాతం ప్రాఫిట్ రూ.1300 వస్తుందని అనడంతో అతడు రూ.1000 ఫోన్‌పే ద్వారా పంపాడు. అదే విధంగా రూ.1300 ఇతడి ఖాతాలో జమయ్యాయి. ఇలా దశల వారీగా రూ.2వేలకు, రూ.2600 ఖాతాలో జమయ్యాయి. దీంతో ఆశతో వారు సూచించిన విధంగా దశల వారీగా రూ.2000, రూ.5వేలు, రూ.15వేలు, రూ.30వేలు, రూ.40వేలు, రూ.50వేలు, రూ.30వేలు వరుసగా పంపాడు. ఈ నెల 18వ తేదీ వరకు ఆ డబ్బులు మొత్తం రూ.1.72లక్షలు పంపాడు. ఆ డబ్బులు తిరిగి అతడి ఖాతాలో జమ కాకపోవడంతో ఆన్‌లైన్ మోసానికి గురయ్యానని పేర్కొంటూ సోమవారం భువనగిరిరూరల్ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. ఈ మేరకు ఐటీ యాక్టు కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు పార్ట్‌టైం జాబ్, ప్రాఫిట్ ఇస్తామని ఆన్‌లైన్ లింకుల ద్వారా తమ వివరాలను తెలపాలని ఎవరైనా ఆశ చూపితే వారి నుంచి వచ్చే లాగిన్‌లను ఓపెన్ చేయవద్దన్నారు. వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని రూరల్ ఎస్‌హెచ్‌వో సూచించారు.

భార్యాభర్తల హత్య కేసులో నిందితుడికి పదేళ్ల జైలు



నిందితుడు రాజమల్లు

భువనగిరి రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : భార్యాభర్తల హత్య కేసులో నిందితుడికి పదేళ్ల జైలు, రూ.20వేల జరిమానా విధిస్తూ సోమవారం జిల్లా ప్రధాన న్యాయాధికారి జయరాజు తీర్పునిచ్చారు. యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో వారణాసి సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం 2023 అక్టోబరు 5న భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన గుంటి బస్వయ్య ఇంటి ముందు ఉన్న గొర్రెల దొడ్డికి గొర్రెలను తీసుకెళ్తున్న క్రమంలో ఇంటి పక్కనే ఉన్న రాసాల రాజమల్లు అలియాస్ రాజమల్లయ్య నా ఇంటి ముందు నుంచి గొర్రెలను తీసుకుపోవద్దని, ఎన్నిసార్లు చెప్పినా వినటం లేదని ఆవేశానికి గురై బస్వయ్యతో గొడవ పెట్టుకున్నాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న పారతో బస్వయ్య తలమీద బలంగా కొట్టాడు. అడ్డువచ్చిన బస్వయ్య భార్య తిరుపతమ్మ మీద కూడా అదే పారతో దాడిచేశాడు. దీంతో బస్వయ్య అక్కడికక్కడే మృతి చెందగా తిరుపతమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎనిమిది రోజుల పాటు చికిత్స పొందుతూ 2023 అక్టోబరు 13న మృతి చెందింది. బస్వయ్య అల్లుడు గంగనమోని శ్రీను ఫిర్యాదుమేరకు అప్పటి సీఐ బీ సత్యనారాయణ కేసు నమోదు చేసుకుని నిందితుడు రాజమల్లును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి జరిగిన వాదోపవాదాలు అనంతరం జిల్లా న్యాయమూర్తి జయరాజు నిందితుడు రాసాల రాజమల్లుకు పదేళ్ల జైలు, రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసును వాదించిన పీపీ శ్రీనివాస్‌రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ పీ నాగరాజు, హెడ్‌కానిస్టేబుల్ నారాయణరెడ్డి, లైజన్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ రావు, ఎస్‌హెచ్‌వో వవీ సంతోష్‌కుమార్‌ను రాచకొండ పోలీస్ కమిషనర్ జీ సుధీర్‌బాబు అభినందించారు.

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య



నాగిరెడ్డి(ఫైల్‌ఫోటో)

గుర్రంపోడు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నం చేసిన రైతు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని వద్దిరెడ్డిగూడెం గ్రామంలో జరిగింది. ఎస్ఐ పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేకల నాగిరెడ్డి(39) ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. బత్తాయి సాగు చేస్తున్నాడు. సాగు పెట్టుబడుల కోసం చేసిన అప్పులకు తోడు ఇటీవల కుటుంబ అవసరాల కోసం అప్పులు చేశాడు. సుమారు రూ.20 లక్షల వరకు అప్పులు ఉన్నట్లు సమాచారం. కొద్దిరోజుల ముబావంగా ఉన్న నాగిరెడ్డి ఈ నెల 23(ఆదివారం) తన వ్యవసాయ క్షేత్రంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. చుట్టుపక్కల రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి హైదరాబాద్‌లో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో తన భర్త ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య మేకల సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నాగిరెడ్డికి భార్యకుమారుడు, కుమార్తె ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



సత్తయ్య(ఫైల్‌ఫోటో)

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలం మల్లాపురంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు తెలిపిన ప్రకారం మండంలోని మల్లాపురం గ్రామానికి చెందిన నేతాల సత్తయ్య(48) ఈ నెల 11వ తేదీన భూతగాదాల నేపథ్యంలో క్రిమిసంహారక మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు వెంటనే చికిత్సనిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. భార్య సాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బావిలో పడి వ్యక్తి ..

మోతె, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని గోల్‌తండాలో ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గోల్‌తండాకు చెందిన ధరావత్ సైదులు(26)కు చివ్వెంల మండలం తుమ్మల తండాకు చెందిన ఇంద్రజతో ఏడేళ్ల కిందట వివాహమైంది. వారికి ఐదేళ్ల బాబు, మూడేళ్ల పాప ఉన్నారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. సుమారు 9 నెలల కిందట సైదులతో గొడవపడి భార్య ఇంద్రజ తల్లిగారింటికి ఇద్దరు పిల్లలను తీసుకొని వెళ్లింది. అప్పటి నుంచి సైదులు మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 22న రాత్రి ఎనిమిది గంటలకు తన భార్య దగ్గరకు వెళ్తున్నానని చెప్పి తల్లి వద్ద కొంత డబ్బును తీసుకుని ఆ రాత్రి ఇంటి నుంచి వెళ్లాడు. మరుసటి రోజు 23న రాత్రి బుర్కచర్ల గ్రామశివారులోని బావి నీటిలో తేలియాడుతున్న సైదులు మృతదేహాన్ని చూసిన స్థానికుడు నిమ్మరబోయిన వీరయ్య తండ్రి మంగ్యాకు సమాచారమిచ్చాడు. తండ్రి ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీయించారు. ప్రమాదవశాత్తు తన కుమారుడు బావిలో పడి చనిపోయాడని తండ్రి మంగ్యా ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

సీసీరోడ్డు ధ్వంసంపై ఫిర్యాదు

అనంతగిరి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన సీసీరోడ్డును గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని గ్రామస్తులు సోమవారం తెలిపారు. అదే గ్రామానికి చెందిన కొంతమంది సోషల్ మీడియాలో చర్చపెట్టుకొని ఆదివారం రాత్రి సమయంలో 15 మీటర్ల మేర రోడ్డును ధ్వంసం చేసినందుకు పోలీసులకు సమాచారమిచ్చినట్లు తెలిపారు. సంబంధిత పంచాయతీరాజ్ ఏఈకు తెలియపరిచామని తెలిపారు. రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఊరంతా నిద్రలో..

వారంతా పనిలో



- ఎండ, వాన, చలిని తట్టుకుని పనులు
- విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు
- నల్లగొండలో 800కు పైగా పారిశుధ్య కార్మికుల విధులు

కోడి కూతకు ముందే వాళ్లు పనులు మొదలుపెడతారు. ప్రజల ఆరోగ్యం కోసం వారి ఆరోగ్యాలను ఫణంగా పెడుతున్నారు. పరిశుభ్రత కోసం చీపురుపట్టి ఊడుస్తూ, పారలతో మురుగుకాల్వలను శుభ్రపరుస్తుంటారు. అలాంటి పారిశుధ్య కార్మికులు వెన్నునొప్పుల తో బాధపడుతున్నా ఎండా, వాన, చలిని తట్టుకుంటూ రహదారులపై, డ్రైనేజీల్లో విధులు నిర్వహిస్తున్నారు. బండెడు చాకిరి చేసినా బతుకు బండి నడిపించడంలో అష్టకష్టాలు పడుతున్న పారిశుధ్య కార్మికుల జీవన చిత్రం.

- (రామగిరి, ఆంధ్రజ్యోతి)

జిల్లా కేంద్రమైన నల్లగొండ మునిసిపాలిటీలో సుమారు 813 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో 633 మంది పారిశుధ్య విభాగంలో పనిచేస్తుండగా, 180 మంది డ్రైవర్లు, విద్యుత్ వంటి వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే వీరంతా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వారే. వీరిలో అనేకమంది 40 ఏళ్లు దాటిన వారే ఉన్నారు. వీరంతా ఉదయం నాలుగున్నరకే నిర్దేశించిన పాయింట్ వద్దకు చేరి బయోమెట్రిక్ వేసి వారికి కేటాయించిన ప్రాంతాలకు వెళ్లి పనుల్లో నిమగ్నమవుతారు. ఉదయం 5 గంటలకు పని ప్రారంభించి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విధులు నిర్వహిస్తుంటారు. 32మంది రాత్రిపూట పనిచేసే సిబ్బంది రాత్రి 9 నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు ప్రధాన రహదారులను ఊడుస్తుంటారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పు అమలుకాకపోవడంతో పారిశుధ్య కార్మికులకు అందుతున్న చాలీచాలని వేతనలతోనే కుటుంబాలను పోషించుకుంటున్నారు. వారాంతపు సెలవులు అమలవుతున్నా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అధికారులు ఎవరైనా ఆదివారాల్లో వస్తే విధులు తప్పవు. ఆదివారం విధులు నిర్వహిస్తే సోమవారం సెలవు ఇవ్వాలని మునిసిపల్ కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నా అమలు కావడం లేదు.

కార్మికుల ఇబ్బందులు ఇవీ

చలికాలంలో విధులు నిర్వహించే క్రమంలో రక్షణ లేకపోతే అస్తమా, కలరా, టైఫాయిడ్, మలేరియా వంటి వాటితో పాటు కళ్లు, చర్మ వ్యాధుల బారినే పడే ప్రమాదం ఉందని పలువురు కార్మికులు వాపోతున్నారు. ఆసుపత్రుల సమీపంలో పనిచేసే వారికి సిరంజీలు, గాజు ముక్కలు,బ్లేడ్ వంటి వాటితో గాయమై ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంది.

సౌకర్యాల కల్పన కాస్త మెరుగే

పారిశుధ్య కార్మికులకు కావాల్సిన సౌకర్యాలు గతంతో పోల్చుకుంటే కాస్త మెరుగుపడిందని కార్మికులు చెబుతున్నారు. ప్రతీ కార్మికుడికి ఏడాదికి రెండు జతల దుస్తులు, సబ్బులు, నూనె, చెప్పులు, గ్లౌసులు వంటివి అందించడంలో అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. ఇకపోతే వీరికి కావాల్సిన పారలు, చీపుర్ల వంటి సమస్య ఎదురుకాకుండా అధికారులు సమకూరుస్తున్నారు.

వానకు తడుస్తూ, చలికి వణుకుతూ

బతుకు బండిని లాగేందుకు ఎండ, వానలను తట్టుకుంటూ, చలికి వణుకుతూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధుల కోసం ప్రతిరోజూ తెల్లవారుజామునే రోడ్లు ఎక్కుతారు. అధికారులు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేస్తుంటారు. వర్షాకాలంలో అయితే వానకు తడుస్తూనే పట్టణాన్ని పరిశుభ్రంగా చేస్తూ పట్టణ ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తున్నారు. మురుగుకాల్వల్లో మట్టి పేరుకుపోతే వచ్చే భరించలేని దుర్వాసనను కూడా తట్టుకొని అందులోకి దిగి విధులు నిర్వహిస్తుంటారు.

కనీస వేతనం అమలుచేయాలి



కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి. రెగ్యులర్ పద్ధతిన పనిచేసే ఉద్యోగులను జవాన్లుగా నియమించాలి. ప్రస్తుతం ఎండాకాలం అయినందున కార్మికుల ఆరోగ్య దృష్ట్యా మధ్యాహ్నం ఒక గంట సడలింపు ఇవ్వాలి. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలి. నల్లగొండలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటుచేయాలి.

- సత్తయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జిల్లా సహాయ కార్యదర్శి

చాలీచాలని జీతంతో కుటుంబాలు వెల్లదీస్తున్నాం



కొన్నేళ్లుగా మునిసిపల్ పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్నాం. చాలీచాలని జీతంతో కుటుంబాలను వెళ్లదీస్తున్నాం. ప్రతీరోజు మురికి కుప్పలతో జీవనం సాగుతోంది. ఒక్కోసారి స్నానం చేసినా శరీరం నుంచి దుర్వాసన వస్తుంటుంది. కష్టానికి తగిన ఫలితం వస్తే బాగుంటుంది.

- చెరుకు రామనర్సమ్మ, కార్మికురాలు

అర్హులందరినీ రెగ్యులర్ చేయాలి



అర్హత కలిగిన కార్మికులందరినీ ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ చేయాలి. ఇప్పటికే వయస్సు మీద పడింది. అయినా ప్రభుత్వం ఏనాడైనా కనికరిస్తుందనే చిరు ఆశతో పని చేస్తున్నాం. కనీసం వేతనమైనా ఇస్తే బాగుంటుంది.

- కొరెక్కల నర్సమ్మ, కార్మికురాలు

ఎన్నికల హామీని అమలు చేయాలి



కొన్నేళ్లుగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు తమ ఉద్యోగాల పర్మినెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికల హామీలో భాగంగా తాము అధికారంలోకి వస్తే పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని అమలుచేయాలి. అమలు కోసం కార్మికులు ఆశతో ఎదురుచూస్తున్నారు. పర్మినెంట్ అయితే మా జీవితాల్లో వెలుగులు నిండుతాయి.

- పాలడుగు యాదయ్య, కార్మికుడు

అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.



కార్మికులకు అందాల్సిన కనీస సౌకర్యాలు ఎప్పటికప్పుడు అందిస్తున్నాం. ప్రతీ ఆరు నెలకొకసారి వైద్యశిబిరం నిర్వహిస్తున్నాం. ఈఎస్ఐ, పీఎఫ్‌లో బకాయిలు ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. రెగ్యులర్ చేయాల్సిన అంశం ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుంది.

- సయ్యద్ ముసాబ్ అహ్మద్, మునిసిపల్ కమిషనర్

రాజకీయ ఆధిపత్యం కోసమే చక్రయ్య హత్య

- ఘటనలో 13మంది అరెస్టు
- హత్యకు అల్లుడే ప్రధాన సూత్రదారి



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నర్సింహ, పక్క డీఎస్పీ రవి

సూర్యాపేట క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో ఇటీవల జరిగిన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య హత్య కేసులో ప్రధాన సూత్రదారి అల్లుడేనని పోలీసులు గుర్తించారు. గ్రామంలో రాజకీయ ఆధిపత్యం కోసం ఈ హత్య జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో 13మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ కేసు వివరాలను ఎస్పీ కొత్తపల్లి నర్సింహ వెల్లడించారు. మిర్యాల గ్రామానికి చెందిన మెంచు చక్రయ్య గతంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్‌గా విజయం సాధించారు. అనంతరం టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తన మూడో కుమార్తె కనకటి సునీతకు మద్దతు, సహకారం ఇచ్చి 2018లో గ్రామ సర్పంచ్‌గా గెలిపించారు. తర్వాత 2020లో అల్లుడు కనకటి వెంకన్నకు సహకరించి నూతన్‌కల్ పీఏసీఎస్ ఛైర్మన్‌గా ఎన్నిక చేశారు. పీఏసీఎస్‌గా ఛైర్మన్ పదవి రావడంతో అల్లుడు బీఆర్ఎస్‌లో మండల నాయకుడిగా ఎదిగాడు. ఈ నేపథ్యంలో చక్రయ్య, వెంకన్న మధ్య పలుమార్లు బేదాభిప్రాయాలు వచ్చాయి. దీంతో చక్రయ్య 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌ను వీడి తిరిగి కాంగ్రెస్‌లో చేరాడు. వెంకన్న మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉన్నాడు. ఎన్నికల అనంతరం ఇద్దరి మధ్య గ్రామంలో స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. 2023లో వెంకన్న ఆధ్వర్యంలో బొడ్రాయిని ప్రతిష్ఠించారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అల్లుడు వెంకన్న కూడా కాంగ్రెస్‌లో చేరాడు. అయితే గ్రామంలో మాత్రం చక్రయ్య ఆధిపత్యమే ఉంది. 2024 మార్చి 13న గ్రామంలో బొడ్రాయి రెండో వార్షికోత్సవం వెంకన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఏడాది మార్చిలో మాత్రం బొడ్రాయి పండుగ మూడో వార్షికోత్సవాన్ని అల్లుడు వెంకన్న సమాచారం ఇవ్వకుండా చక్రయ్య నిర్వహించారు. దీంతో ఆగ్రహంతో వెంకన్న ఉన్న చక్రయ్యను హతమార్చాలని తన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి ఈ నెల 13వ తేదీన కుట్ర పన్నాడు. ఈ నెల 17న చక్రయ్య తన పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా వెంకన్న ప్రధాన అనుచరులైన కనకటి శ్రవణ్, కనకటి లింగయ్య, కనకటి శ్రీకాంత్, గంధసిరి వెంకటేష్, కనకటి ఉప్పలయ్య, పెద్దింటి మధు, పెద్దింటి గణేష్ కలిసి చక్రయ్యను కర్రలు, ఇతర మారణాయుధాలతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశారు. హత్యకు సంబంధించి మృతుడు చక్రయ్య కుమార్తె గునగంటి అనిత ఫిర్యాదు మేరకు పలువురు అనుమానితులపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు గ్రామం నుంచి పరారై సోమవారం రెండు కార్లలో తుంగతుర్తికి వస్తూ వెలుగుపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు పట్టుబడ్డారు. నిందితులను విచారించగా చక్రయ్యను హత్య చేయించింది తామేనని అంగీకరించారు. చక్రయ్యను హతమార్చిన వెంటనే నిందితులు తమ సెల్‌ఫోన్లను పారేసి, కొత్త సిమ్‌కార్డులు, ఫోన్లు కొనుగోలు చేసి వినియోగించుకున్నారు. మరిచిపోకుండా ఓ కాగితంపై రాసి పెట్టుకున్నారు. ఈ హత్య కేసులో 13మందిని అరెస్టుచేసి, నిందితుల నుంచి రెండు కార్లు, 10సెల్‌ఫోన్లతో పాటు నూతన సెల్‌ఫోన్ నెంబర్లు రాసిపెట్టుకున్న పేపర్‌ను స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్న కనకటి శ్రవణ్, కనకటి లింగయ్య, కనకటి శ్రీకాంత్, గంధసిరి వెంకటేష్, పెద్దింటి మధు, పెద్దింటి గణేష్‌లు ఇటీవల తుంగతుర్తి కోర్టులో లొంగిపోయారన్నారు. మిర్యాల గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ కనకటి వెంకన్నపై గతంలో అనేక కేసులు ఉన్నాయని, అదేవిధంగా రౌడీషీట్ ఉందన్నారు. గ్రామంలో వెంకన్న పలువురిని బెదిరించి భూమిని బలవంతంగా తీసుకున్నట్లు తనకు సమాచారముందని, బాధితులు ఫిర్యాదుచేస్తే విచారించి న్యాయం చేస్తామన్నారు. సమావేశంలో డీఎస్పీ గొల్లూరి రవి, తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్, నూతన్‌కల్ ఎస్ఐ మహేంద్రనాథ్, సిబ్బంది గోదేశి కర్ణాకర్, జోగు సైదులు, సందీప్ తదితరులు ఉన్నారు.

హత్య కేసులో కుటుంబ సభ్యులు

మిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య హత్య కేసులో నిందితుల్లో మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు. చక్రయ్య పెద్ద కుమార్తె కనకటి స్వరూప, ఆమె భర్త ఉప్పలయ్య, కుమారుడు శ్రవణ్, మూడో కుమార్తె కనకటి సునీత ఆమె భర్త కనకటి వెంకన్న, వారి కుమార్తె శ్రావ్య, ఐదో కుమార్తె కనకటి కల్యాణి ఆమె భర్త లింగయ్య, చక్రయ్య పెద్ద కుమార్తె స్వరూప కుమార్తె అనూష, పెద్ద కుమార్తె స్వరూప, కుమారుడు శ్రవణ్ ఈ హత్య కేసులో నిందితులుగా ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మద్దిరాల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం ముకుందాపురం గ్రామశివారులోని పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన కొరిపల్లి సందీప్‌రెడ్డి, రేసు జగదీష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తమ్మరబండపాలెంలో రేషన్ బియ్యం..

అనంతగిరి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. తమ్మరబండపాలెం గ్రామానికి చెందిన జగన్నాథం నరేష్, పుట్టబంతి వెంకటలక్ష్మీ, ఇద్దరు తమ ఆటలో 11 బస్తాల్లో నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా డీటీ రామిరెడ్డితో కలిసి పట్టుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి పట్టివేత, ఇద్దరు నిందితుల అరెస్ట్



గంజాయి కేసు వివరాలు వెల్లడిస్తున్న సూర్యాపేట సీఐ వీరరాఘవులు

సూర్యాపేట క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : గంజాయిని రవాణాచేస్తున్న ఇద్దరు నేరస్థులను సూర్యాపేట పట్టణ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి కిలో 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం పట్టణ ఇన్‌స్పెక్టర్ పీ వీరరాఘవులు సూర్యాపేట పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ నెల 24న ఉదయం సూర్యాపేట పట్టణానికి చెందిన పాతనేరస్తుడు దాసరి సిద్ధార్థ, ఇంటర్ విద్యార్థి మహ్మద్ ఉమర్ కలిసి బైక్‌పై కోదాడ వైపు నుంచి సూర్యాపేట పట్టణానికి వస్తున్నారు.ఆ సమయంలో ఖమ్మం క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలుచేస్తున్న పోలీసులు వారు ప్రయాణిస్తున్న బైక్‌ను ఆపారు. వారి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో వారి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో గంజాయి లభించింది. వెంటనే ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని వారి నుంచి కిలో 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితుల్లో సిద్ధార్థపై గతంలో హయత్‌నగర్, సూర్యాపేట పట్టణ పోలీస్‌స్టేషన్ల పరిధిలో గంజాయి విక్రయాలకు సంబంధించి, చౌటుప్పల్, బాలాపూర్ వనస్థలిపురం పోలీస్‌స్టేషన్లలో దొంగతనాలకు సంబంధించిన కేసులు ఉన్నాయన్నారు. సమావేశంలో పట్టణ ఎస్ఐలు ఈట సైదులు, ఎం.ఆంజనేయులు, సిబ్బంది వీరయ్య, నవీన్ ఉన్నారు.

ఆయాసంతో డయల్ 108కు ఫోన్

● అనంతరం ఫోన్ ఎత్తకపోవడంతో వెనుదిరిగిన సిబ్బంది ● తెల్లవారేసరికి మృతి

నిడమనూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఆస్తమా వ్యాధి కారణంగా ఒక్కసారిగా ఆయాసం పెరిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఆ సమయంలో ఎవరూ చుట్టుపక్కల లేకపోవడంతో మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం నందికొండవారిగూడెం శివారులో ఆదివారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ గోపాల్‌రావు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడలోని సీతారాంపురానికి చెందిన షేక్ సలాం(50) గతంలో మిర్యాలగూడ మునిసిపాలిటీలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం చేసి కొంతకాలం క్రితం మానేశాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఏజెంట్‌గా ఉంటూ వ్యవసాయభూములు, తోటలు, ప్లాట్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొద్దిరోజులుగా హెర్నియా, ఆస్తమా వంటి వ్యాధులతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో నిడమనూరు మండలం నందికొండవారిగూడెం శివారులో కంభంపాటి వెంకట్‌రెడ్డి అనే రైతుకు చెందిన బత్తాయితోట విక్రయానికి ఉందని తెలిసి ఆదివారం తోట వద్దకు వచ్చి అక్కడ తిరుగుతూ తోట గురించి చుట్టుపక్క రైతులను విచారించాడు. తనకున్న ఆస్తమా వ్యాధి కారణంగా సాయంత్రం ఒక్కసారిగా ఆయాసం పెరిగింది.

108 అంబులెన్స్‌కు ఫోన్

ఆయాసం పెరగడంతో సలాం సాయం కోసం 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి వివరాలు చెప్పాడు. తనకు ఆయాసం వస్తోందని, హెర్నియాతోనూ ఇబ్బంది పడుతున్నట్లు సిబ్బందికి చెప్పి వెంటనే రావాలని కోరాడు. వారు వాహనంతో నందికొండవారిగూడెం గ్రామానికి చేరుకుని సలాం ఫోన్‌కు తిరిగి ఫోన్ చేశారు. చీకటి అవడం, ఎంతసేపటికి ఫోన్ ఎత్తకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు. సోమవారం ఉదయం అటుగా వెళ్తున్న రైతులు సలాం మృతి చెంది ఉండటాన్ని గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియాఆస్పత్రికి తరలించారు. మృతుడి కుమారుడు షేక్ సోఫియాన్ సోమవారం ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

కన్సొలేషన్ విజేతలు వీరే...

సంఖ్య	పేరు	గ్రామం	ఫోన్ నెంబర్
1.	జి.గంగాధర్‌రెడ్డి	నల్లగొండ	9666497274
2.	జి.శ్రీనివాస్	నిడమనూరు	8008498139
3.	డి.వెంకటరమణారెడ్డి	నేరేడుచర్ల	9912345694
4.	యండి.అఫ్సర్‌హుస్సేన్	నల్లగొండ	9948471878
5.	వి.లక్ష్మీనారాయణ	కె.మల్లేపల్లి	9491329136
6.	కె.ధన్‌రాజ్	సుద్దాల	9989131700
7.	ఎస్.సురేష్	యాదగిరిగుట్ట	8074254462
8.	కె.దినేష్‌రెడ్డి	దోనకల్	9949716906
9.	జి.సత్యనారాయణ	కె.మల్లేపల్లి	7075059834
10.	శ్రీసాయి	సూర్యాపేట	9989947535
11.	టి.విజయగౌరి	భువనగిరి	9848595878
12.	జి.శ్రీశైలం	బీబీనగర్	9951511596
13.	పి.శ్రీధర్	హాలియా	9959050920
14.	జె.మంజుల	పొడిచేడు	8186980756
15.	బి.మారెమ్మ	హుజూర్‌నగర్	8500658070
16.	ఎస్.చంద్రం	మర్రిగూడెం	9392950220
17.	బి.పుష్పలత	హాలియా	8466990655
18.	బి.శైలజ	సూర్యాపేట	9885871618
19.	వై.సరస్వతి	నల్లగొండ	9399923112
20.	సి.హెచ్.నేహ	మోత్కూర్	9885183147
21.	వి.సైదులు	కుడకుడ	9381483080
22.	వై.సాత్విక	సూర్యాపేట	8501957355
23.	యం.ప్రత్యూష	నసీంపేట	8333960334
24.	యం.అక్షర	నల్లగొండ	9666592149
25.	యం.రామనర్సమ్మ	రామన్నపేట	9908489078
26.	యం.అనిల్‌కుమార్	నల్లగొండ	8074536003
27.	ఎ.సుజాత	కీతవారిగూడెం	8096631858
28.	పి.వెంకటేష్	మల్యాల	9948458017
29.	ఎ.రమాదేవి	యాదగిరిగుట్ట	9299952910
30.	సి.కార్తీక్	నల్లగొండ	7285957876
31.	జె.నరేష్	పొడిచేడు	9505580338
32.	ఎస్.కె.అల్మస్	చిట్యాల	9885932045
33.	ఎస్.శిరీష	నల్లగొండ	7032512800
34.	పి.ఉమ	తిరుమలగిరి	9951050042
35.	యం.ప్రియాన్‌శ్రీ	భువనగిరి	9515300185
36.	జి.సైదులు	పెన్‌పహాడ్	9618635703
37.	ఎస్.కె.సుభాని	తిరుమలగిరి	7702749009
38.	సి.హెచ్.అంజయ్య	మోత్కూర్	9966160498
39.	కె.సాయిప్రియ	సూర్యాపేట	9949837834
40.	డి.శేషగిరిరావు	మేళ్ళచెర్వు	9849587660
41.	డి.యాదగిరి	మిర్యాలగూడ	9381196066
42.	పి.ధనలక్ష్మీ	నల్లగొండ	9959839146
43.	శ్రీమన్	నల్లగొండ	9573099452
44.	కె.రాజేష్	సూర్యాపేట	7396909974
45.	జి.రమాదేవి	కె.మల్లేపల్లి	7075059834
46.	జి.రాఖీతేజ	పెర్కకొండారం	7729095429
47.	ఎస్.సునీత	కంచనపల్లి	9515496163
48.	కె.వెంకన్న	కొరటికల్	9908871990
49.	యం.బాబురావు	ఇస్తలాపురం	9866344947
50.	బి.సైన	రామన్నపేట	9949414248
51.	యం.వెంకటలక్ష్మీ	నల్లగొండ	9912405747
52.	పి.ధనలక్ష్మీ	మిర్యాలగూడ	9951207607
53.	జె.నాగమణి	సూర్యాపేట	8801106666
54.	ఆర్.సంతోష	భువనగిరి	9666001022
55.	కె.నాగరాజు	పూసలపాడు	7997535254
56.	యం.వాసుదేవారెడ్డి	అప్పాజిపేట	9949391734
57.	డి.శ్రీను	మునగాల	9885774829
58.	ఎస్.శంకర్	తిప్పర్తి	9603636039
59.	వి.చంద్రయ్య	కోదాడ	7989987678
60.	ఎస్.కె.సీమబేగం	చిట్యాల	9346710554
61.	ఎస్.శ్రావణి	నల్లగొండ	9912647475
62.	ఎస్.లక్ష్మీ	భువనగిరి	9110369038
63.	ఎస్.రేణుక	ఆలేరు	8247038050
64.	జి.నాగరాజు	సూర్యాపేట	9885260787
65.	సి.కవిత	నల్లగొండ	9052984142
66.	బి.యాదాచారి	నార్కట్‌పల్లి	9989678130
67.	సి.హెచ్.అంజయ్య	చిట్యాల	9951655619
68.	జేబున్నిసాబేగం	రామన్నపేట	9505275796
69.	యం.యశ్వంత్	నకిరేకల్	8688401041
70.	సి.నరేష్	అన్నారం	9666245024
71.	జి.వెంకటేశ్వర్లు	తిప్పర్తి	8919611974
72.	సయ్యద్ నవీద్ పాషా	నల్లగొండ	9398634108
73.	జి.ప్రసన్నప్రియ	నకిరేకల్	7386361734
74.	యం.అలేఖ్య	దేవరకొండ	9705504935
75.	ఎస్.పద్మ	నకిరేకల్	9948865572
76.	బి.అజయ్	ఈటూరు	9573720091
77.	సి.రామారావు	నల్లగొండ	9885521087
78.	జి.కనకయ్య	గాంధీనగర్	9963618279
79.	యం.డి.ఫయాజ్‌అలీ	కోదాడ	9848652786
80.	పి.సముద్ర	కతాల్‌గూడ	7780444056
81.	కె.మనోజ్	పసునూరు	8919916332
82.	వి.మోక్షిత్	తుప్రాన్‌పేట	8125368498
83.	బి.రవీంద్రప్రసాద్	మిర్యాలగూడ	9440605498
84.	ఎన్.ఎన్.చారి	దేవరకొండ	9010316002
85.	ఖాజామొహినొద్దీన్	నల్లగొండ	9985947801
86.	ఎన్.వెంకటయ్య	నసర్లపల్లి	7799414343
87.	బి.జోత్స్న	నల్లగొండ	9154103032
88.	సి.రమేష్	నల్లగొండ	9948126475
89.	యం.రాంచరణ్	తిప్పర్తి	9705070702
90.	డి.రామ్‌కుమార్	మిర్యాలగూడ	8374098619
91.	ఎ.అక్షర	నల్లగొండ	9391966994
92.	ఎస్.వెంకన్న	మామిడాల	9949375012
93.	జి.చరణ్	పెద్దవూర	9505236422
94.	కె.మహిరశ్రీ	నల్లగొండ	9849910164
95.	జి.వీరయ్య	నల్లగొండ	9912572969
96.	ఎస్.కె.మస్తాన్	కుడకుడ	6281494752
97.	కె.శిరీష	రామడుగు	9398448896
98.	జి.వెంకటేశం	పారుపల్లి	9908293280
99.	సి.హెచ్.విజయ	మాధాపురం	8074320216
100.	ఎన్.రమేష్	అప్పాజిపేట	9666806813


నల్లగొండ జిల్లా కేంద్రంలోని 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో డ్రా తీస్తున్న మునిసిపల్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి, గుమ్ముల మోహన్‌రెడ్డి


డ్రా అనంతరం కూపన్ చూపుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


డ్రా తీస్తున్న డాక్టర్ కోడె శశాంక్, ఆంధ్రజ్యోతి సిబ్బంది

ఈ ఆనందం మా సొంతం

- **ఆంధ్రజ్యోతి డ్రా విజేతల్లో వెల్లివిరిసిన సంతోషం**
- **మంత్రి కోమటిరెడ్డి ఫోన్ కాల్‌తో రెట్టింపైన ఉత్సాహం**

నల్లగొండ, మార్చి24 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రా లో విజేతలైన వారిలో సంతోషం అంబరాన్నంటింది. సోమవారం నల్లగొండ ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో 22వ వార్షికోత్సవ పురస్కారంలో బా గంగా కార్ అండ్ బైక్ రేస్ డ్రా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతులకు సంబంధించి డ్రా తీసి గెలుపొందిన విజేతలకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో డ్రా విజేతలు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు మంత్రి వెంకట్‌రెడ్డి ఫోన్‌కాల్‌తో వారి ఉత్సాహం మరింత రెట్టింపైయింది. ఈ సందర్భంగా విజేతల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

చాలా సంతోషంగా ఉంది



ఆంధ్రజ్యోతి 22వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్ అండ్ బై క్ రేస్‌లో ప్రథమ బహుమతి రావడం చాలా సంతోషంగా ఉంది. గత నాలుగేళ్లుగా 'ఆంధ్రజ్యోతి' పాఠకునిగా ఉన్నాను. డ్రాలో నా పేరు రావడం స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫోన్ చేసి తెలియజేయడం నమ్మలేకపోతున్నాను. తాను ఎంతో కాలంగా ఆంధ్రజ్యోతి పత్రికను అభిమానిస్తూ వస్తున్నాను. ప్రజల సమస్యలను వెలుగెత్తి చాటేలా 'ఆంధ్రజ్యోతి' దిన పత్రిక వార్తలను అందిస్తు ముందుకు సాగుతుంది.

ఏలుగూరి కార్తీక్, సూర్యాపేట జిల్లా
(ప్రథమ బహుమతి విజేత)

ఆంధ్రజ్యోతి ఇచ్చిన మంచి కానుక



లక్కీ డ్రాలో ద్వితీయ బహుమతి రావడం 'ఆంధ్రజ్యోతి' ఇచ్చిన కానుకగా భావిస్తున్నా. నేను మొదటి నుంచి వీరాభిమానిని. పేపర్‌లో రచన, సాహిత్య పేజీ అంటే నాకు ఎంతో ఇష్టం. సుమారు 20 ఏళ్లుగా పేపర్ వేయించుకుంటున్నాను. ఇప్పటికి ఎన్నోసార్లు కూపన్లు పంపించాను. కానీ ఈ సారి అదృష్టం కొద్దీ బహుమతి లభించడం చాలా సంతోషంగా ఉంది. 'ఆంధ్రజ్యోతి' ఎండీ వేమూరి రాధాకృష్ణకు, జిల్లా సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు.

చిలువేరు వెంకటేశం, చిలుకూరు, సూర్యా పేట జిల్లా
(ద్వితీయ బహుమతి విజేత)

ఊహించలేక పోయాం



ఆంధ్రజ్యోతి నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్‌లో తృతీయ బహుమతి లభించిదంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫోన్ చేసి తెలియజేయడంతో ఆశ్చర్యానికి గురయ్యాను. వాస్తవమా కాదా అంటూ కొద్ది సేపు సందిగ్ధంలో పడ్డా. మొదటి నుంచి ఆంధ్రజ్యోతి పాఠకునిగా ఉంటున్నాను. వార్తలను నిర్భయంగా నిష్పక్షపాతంగా రాయమే కాకుండా న్యూటల్‌గా ఉండడమే ఆంధ్రజ్యోతి పాఠకునిగా తనను ఆకట్టుకుంది.

పొనుగోటి శంకర్‌రావు, శాంతినగర్, నల్లగొండ
(తృతీయ బహుమతి విజేత)


డ్రాలో పాల్గొన్న నకిరేకల్ ఏజెంట్ యోగానందం తదితరులు


డ్రాలో పాల్గొన్న పాఠకులు




డ్రాలో పాల్గొన్న ఆంధ్రజ్యోతి ఏసీఎం ఉప్పం భాస్కర్‌రావు, సిబ్బంది


డ్రాలో పాల్గొన్న ఆంధ్రజ్యోతి సిబ్బంది, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ రవికుమార్


డ్రాలో పాల్గొన్న మహిళా పాఠకులు

ట్రాక్టర్ డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం.. పదేళ్ల జైలు

- **2018లో వేములకొండలో ట్రాక్టర్ బోల్తా ఘటనలో 15 మంది కూలీలు మృతి**
- **నిందితులకు శిక్షలు ఖరారు చేసిన నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రధాన న్యాయమూర్తి**

యాదాద్రి మార్చి24(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి 15మంది కూలీల మృతికి కారణమైన నిందితులకు నల్లగొండ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు శిక్ష, జరిమానా ఖరారు చేసింది. 2018 జూన్ 24న జరిగిన ట్రాక్టర్ ప్రమాదం ఘటనపై దోషులకు 10సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. ట్రాక్టర్ ప్రమాదానికి కారణమైన నేరస్తులు ఏ-1 ఆలూరి వెంకటరమణ, ఏ2 దూళిపాళ్ల నాగేశ్వరరావులు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో పాటు ధాన్యం, వ్యవసాయ సామాగ్రిని తరలించేందుకు మాత్రమే ఉపయోగించాల్సిన ట్రాక్టర్‌ను చట్ట విరుద్ధంగా వ్యవసాయ కార్మికులను తరలిస్తూ నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా ట్రాక్టర్‌ను నడపడంతో మూసీనది కాల్వలో మునిగి 15మంది కూలీలు మృత్యువాత పడ్డారు. 17మంది క్షతగాత్రులు కావడానికి కారణమైన వీరికి కోర్టు శిక్ష విధించింది. వలిగొండ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో యు/ఎస్304(2), 325, 324, 109 ఐపీసీ, సెక్షన్ 3(2)(వీ), 3(1)(సీ) ఆఫ్ ఎస్సీ, ఎస్టీ నిందితులకు కోర్టు శిక్షను నిర్ధారించింది. ఏ-1 నిందితునికి 10సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.5వేల జరిమానా, ఏ-2 నిందితుడికి రూ.5వేల జరిమానాను యూ/ఎస్ 181 ఆఫ్ మోటారు వాహనాల చట్టం ప్రకారం కోర్టు శిక్ష విధించింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. అఖిల వాదనలు వినిపించారు.

మృతులంతా వ్యవసాయ కూలీలే

వలిగొండ ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందిన వారంతా కూడా పొట్టకోసం పనిచేసే కూలీలే. వలిగొండలో పత్తి విత్తడానికి కూలీలతో వెలుతున్న ట్రాక్టర్ మూసీ కాల్వలో పల్టీ కొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. మృతుల్లో మూడేళ్ల బాలుడితో పాటు 14 మంది మహిళలు ఉన్నారు. మరో 17మంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. వీరంతా వలిగొండ మండలం వేములకొండకు చెందిన రెక్కాడితే కానీ గొక్కాడని నిరుపేద వ్యవసాయ కుటుంబాలకు చెందిన మహిళలు, చదువుకుంటున్న బాలికలే ఉన్నారు.

బయలు దేరిన పది నిమిషాలలోపే..

వేములకొండ గ్రామానికి గుంటూరు జిల్లా నుంచి వెంకటనారాయణ అలియాస్ వెంకట్రావ్ దాదాపు పది సంవత్సరాల క్రితం వలస వచ్చాడు.. వేముల కొండగ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తుల వద్ద దాదాపు 40ఎకరాల రేగడి భూములను కౌలుకు తీసుకుని పత్తిసాగు చేసేవాడు. ఈ నేపద్యంలో పత్తి సాగుచేయడానికి దుక్కి సిద్ధం చేసిన కౌలు రైతు వెంకటనారాయణ పత్తి విత్తడానికి గ్రామంలో దాదాపు 30మంది కూలీలను తన సొంత ట్రాక్టర్‌లో ఎక్కించుకుని ఉదయం 9.30గంటల సమయంలో రేగడికి బయలు దేరాడు. వేముల కొండనుంచి బయలుదేరిన 10నిమిషాల్లోనే మూసీ కాల్వ కట్టపై ట్రాక్టర్ పల్టీకొట్టింది. అతివేగంగా వెళుతుండగా అదుపుతప్పిన ట్రాక్టర్ ట్రాలీ కోళ్లగూడు మాదిరి మూసీ నీటి కాలువలో పల్టీ కొట్టడంతో అందులో చిక్కుకు పోయిన 14మంది మహిళలతో పాటు మూడేళ్ల బాలుడు అక్కడికక్కడే మృతిచెందారు. ట్రాక్టర్ అదుపు తప్పి కాల్వలోకి దూసుకువెళతుందని గమనించిన ఇంజన్‌పై కూర్చున్నవారు, ట్రాలీ పక్క డోర్లపై కూర్చున్న యువతులు, మహిళలు ప్రమాదం నుంచి గాయాలతో బయటపడ్డారు. ట్రాక్టర్ పల్టీ కొడుతుండగా చూసిన ఓ బాలిక కేకలు వేస్తూ గ్రామానికి వెళ్లి చెప్పడంతో హుటాహుటిన గ్రామస్తులు సంఘటనా స్థలికి చేరుకుని ట్రాలీ కింద చిక్కుకున్నవారిని రక్షించారు.

మృతులు: ఎనుగుల మాధవి(30), బీసు కవిత(20), కాడిగల్ల లక్ష్మమ్మ(40), కాడిగల్ల మానస(18), కాడిగల్ల నర్మద(25), ఇంజమూరి శంకరమ్మ(32), ఇంజమూరి నర్సమ్మ(50), అంబాల రాములమ్మ(60), అరూర్ మణెమ్మ(30), గండెబోయిన అండాలు(35), బోయ శకుంతల(35), బోయ మల్లికార్జున్(3), జడిగె మారమ్మ(55), బందారపు స్వరూప(35), పంజాల భాగ్యమ్మ(30) ఉన్నారు.

క్షతగాత్రులు: కన్నెబోయిన మంజుల, జోగు శాంతమ్మ, రత్నకుమారి, కాడింగుల హేమలత, మంటిపెల్లి లక్ష్మమ్మ, అంబాల సోములమ్మ, వింజమూరి లక్ష్మమ్మ, రాపోలు జయమ్మ, బొంగు లక్ష్మమ్మ, కాడిగళ్ల అఖిల , కాడిగల్ల తేజ, కొత్త అనిత, బొంత మంజుల ఉన్నారు.

గుట్టలో శివకేశవులకు విశేష పూజలు

యాదగిరిగుట్ట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దివ్య ఆలయంలో సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభు స్వామిఅమ్మవారికి వైష్ణవ పాంచ రాత్రాగమ రీతిలో, పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామివారి శివాలయంలో స్ఫటికమూర్తులకు శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ప్రధానాలయంలో సుప్రభాత సేవతో స్వామి అమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు మూలమూర్తులను వేదమంత్ర పఠనాలు, పంచామృతాలతో అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు. అష్టభుజి ప్రాకార మం డపంలో ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించిన పూజారులు విశ్వక్సేనుడికి తొలి పూజలు చేపట్టి సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం వేళ అలంకార వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు ఆగమశాస్త్రరీతిలో కొనసాగాయి. శివాలయంలోని ముఖ మండపంలో స్ఫటికమూర్తులకు అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. శివపార్వతుల ఉత్సమూర్తులకు పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.18,61,839ల ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. స్వామిని త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి అమర్‌నాథ్‌గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో భాస్కర్‌రావు లడ్డూ ప్రసాదాలను అందజేశారు.


యాదగిరిగుట్టపై శివాలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

ఉపాధ్యాయురాలిని వేధిస్తున్న హెచ్‌ఎం సస్పెన్షన్

చింతపల్లి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): సహచర ఉపాధ్యాయురాలిని తరచూ వేధిస్తున్న ప్రధానోపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నెల్వలపల్లిలో ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఏడు తరగతులు నిర్వహిస్తుండగా, మొత్తం 24మంది విద్యార్థులు ఉన్నారు. ఉపాధ్యాయురాలు, హెచ్‌ఎం వేణుగోపాల్ నిర్వహిస్తున్నారు. మహిళా ఉపాధ్యాయురాలిని హెచ్‌ఎం వేణుగోపాల్ తరుచూ వేధిస్తుండేవాడు. మహిళా టీచర్ పట్ల అమర్యాదగా వ్యవహరించేవాడు. వేధింపులు తాళలేక సదరు ఉపాధ్యాయురాలు జనవరి 3వ తేదీన డీఈవోకు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేరకు మార్చి 21వ తేదీన నకిరేకల్ ఎంఈవో పాఠశాలలో విచారణ నిర్వహించారు. పాఠశాలలో హెచ్‌ఎం ప్రవర్తించే తీరును పరిగణనలోకి తీసుకుని విధి నిర్వహణలో నిర్లక్ష్యంతో పాటు ఉపాధ్యాయురాలిని మానసికంగా వేధించారని విద్యాశాఖకు నివేదిక అందజేశారు. ఉపాధ్యాయురాలిని వేధించడం, విధుల్లో నిర్లక్ష్యం వహించిన హెచ్‌ఎంను సస్పెండ్ చేసినట్లు డీఈవో భిక్షపతి తెలిపారు. విద్యార్థులను సరదాల కోసం సినిమాలకు తీసుకెళ్లి వారికి హెచ్‌ఎం వారికి కావాల్సిన తినుబండారాలు ఇప్పించేవాడనే ఆరోపణలు ఉన్నాయి.

ఎండిన పంటలకు ప్రభుత్వం
పరిహారం ఇవ్వాలి

- **బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**

రామన్నపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఎండిపోయిన పంటకు పంటకు పరిహారం ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి డిమాండ్‌చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెంలో ఎండిపోయిన పంట పొలాలను నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండిపోయిన పంట పొలాలకు రూ.30వేలు తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. ధర్మారెడ్డి కాలువకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, నకిరేకంటి మొగులయ్య, బండా మధుకర్, వనం అంజయ్య, తాటిపాముల శివకృష్ణ, కొరివి శంకర్, కూరెళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాటాలు

మునుగోడు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవన నిర్మాణ కార్మికుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. మునుగోడులో సోమవారం జరిగిన ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మికుల సంక్షేమ బోర్డు సమస్యలకు నిలయంగా మారిందన్నారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డులో కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వ్యతిరేకంగా కొత్తగా తీసుకొచ్చిన చట్టాలను తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. సభ ప్రారంభానికి ముందు కార్మిక .జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు చాపల శ్రీను, కార్యదర్శులు దుబ్బ వెంకన్న, బెల్లం శివయ్య. ఈద యాదయ్య, నర్సింహ, కృష్ణయ్య, రాములు, శ్రీను, మారయ్య, నాగేష్, వెంకన్న, గిరి, స్వామి, శంకర్, నర్సింహ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకుడు పల్లా దేవేందర్‌రెడ్డి



నకిరేకల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శంభయ్య

నకిరేకల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్ బార్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సీనియర్ న్యాయవాది పూజార్ల శంభయ్య మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పి.పాపయ్య, జనరల్ సెక్రటరీ డి.సోమయ్య, జాయింట్ సెక్రటరీ పి.మీరా మనోహర్, కోశాధికారి నాగరాజు, స్పోర్ట్స్ కల్చరర్ సెక్రటరీ మురళీకృష్ణ తదితరులు ఎంపికయ్యారు.

పాఠశాలకు టీవీ బహూకరించిన విశ్రాంత ఉపాధ్యాయురాలు

నల్లగొండరూరల్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): నల్లగొండ మండలంలోని అప్పాజీపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయురాలు రమాదేవి టీవీని బహూకరించారు. సోమవారం తన కుటుంబసభ్యులతో కలిసి వచ్చి తన రిటైర్మెంట్ ఫంక్షన్‌లో ఇచ్చినమాట ప్రకారం టీవీని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మాలతి, హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు మల్లిఖార్జున్, సునీత, కృష్ణయ్య, సోమనర్సయ్య పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

● డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



చెక్కులను పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా ఉంటోందని డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మునుగోడు తహసీల్ కార్యాలయంలో మండలానికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రణాళికాబద్ధంగా కట్టుబడి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ నుంచి ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ప్రవేపెట్టి అమలు చేసే సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జిల్లాకు మంచి పేరుతీసుకురావాలి : ఎస్పీ

నల్లగొండ రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పట్టుదలతో నేర్చుకొని మరెన్నో విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. పట్టణంలోని తైక్వాండో అకాడమీ విద్యార్థులకు సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బ్లాక్ బెల్ట్, అర్హత సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఏదో ఒక రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయస్థాయిలకు ఎదిగే విధంగా ప్రోత్సహిస్తున్న తైక్వాండో మాస్టర్ చింత అనిల్‌కుమార్‌ను అభినందించారు. శివ, రామాంజనేయ, పూర్ణచంద్ర, ఉమేష్‌చంద్ర తదితరులకు ఆయన బ్లాక్ బెల్టులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు.

రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు ప్రచారం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్

నకిరేకల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రాజకీయ లబ్ధి కోసమే చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యే వీరేశం, కాంగ్రెస్ కార్యకర్తలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి అన్నారు. నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 10వ తరగతి ప్రశ్నపత్రం లీకేజీ విషయంలో ఎమ్మెల్యేకు కాని, కాంగ్రెస్ కార్యకర్తలకు కానీ ఎలాంటి సంబంధం లేదని, కావాలని లింగయ్య అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో లింగయ్యకు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఆయనలో మార్పు రాలేదని అన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు క్షమించరని పేర్కొన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, కౌన్సిలర్ గాజుల సుకన్య, నాయకులు గాదగోని కొండయ్య, లింగాల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు పడుతున్నరైతులు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ప్రసన్నరాజ్

నకిరేకల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ అన్నారు. నకిరేకల్‌లో సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. రైతుబంధు, రైతుభరోసా అమలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రూ.2లక్షలకు పైగా అప్పులు ఉన్న రైతులను బ్యాంకులో చెల్లిస్తే ఇప్పటి వరకు కూడా వారికి రుణమాఫీ కాలేదన్నారు. రుణమాఫీలో మాఫీకి రైతుల పేర్లు వచ్చినా ఏపీజీవీబీ బ్యాంకును టీఎస్ జీవీబీ బ్యాంకుగా మార్చడంతో ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్‌తో రుణమాఫీ మంజూరైన రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో నకిరేకల్ మార్కెట్ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, చెరుకు వెంకటాద్రి, మిథిన్ పాల్గొన్నారు.

దేవాలయాల్లో సౌకర్యాలు కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

రామగిరి, మార్చి 24: రానున్న ఉగాది, శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని దేవాలయాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి కోరారు. దేవాలయాల్లో చలువ పందిళ్లు, మంచినీటి వసతులు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. హిందూ మతస్థులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగస్వామి, నాయకులు పాలకూరి రవి, విద్యాసాగర్‌రెడ్డి, పకీర్ మోహన్‌రెడ్డి, చింత ముత్యాలరావు, రావెళ్ల కాశమ్మ, మునగాల సుధారాణి, కిషన్, శ్రీనివాస్‌రెడ్డి, నీరజ పాల్గొన్నారు.

ఎండిన పొలాలకు ఎకరాకు రూ. 30 వేలు ఇవ్వాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ రూరల్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): భూగర్భజలాలు ఎండిపోయి నీటి ఎద్దడి కారణంగా ఎండిన పంట పొలాలకు పంట నష్టపరిహారం ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు, రైతు కూలీలు, నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాటలు చెబుతూ పదేళ్లు కాలం గడిపిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందన్నారు. అనంతరం నాయబ్ తహసీల్దార్ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొండ అనురాధ, సత్యనారాయణ, వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

యాంత్రీకరణకు సిద్ధం



» మహిళా రైతులకు యంత్ర పరికరాలు
» మునుగోడుకు రూ. 22.42 లక్షల నిధులు

మునుగోడు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు ఊతమిచ్చేందుకు యాంత్రీకరణ పథకాన్ని ఎట్టకేలకు మళ్లీ అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ దఫా మహిళా రైతుల పేర్ల మీద వర్తింపజేసేందుకు ప్రాధాన్యత కల్పిస్తూ ఈ నెల 17వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గత ప్రభుత్వం హయాంలో ఆరేళ్లుగా నిలిచిపోయిన పథకంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ పథకాన్ని పునరుద్ధరణ చేయటంతో రైతులకు కొంత ఊరట లభించిందని పలువురు పేర్కొంటున్నారు. ఈ మేరకు పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిధులు మంజూరు

వ్యవసాయ యాంత్రీకరణ ఉప ప్రణాళిక పథకం (ఎస్‌ఎంఏఎం) అమలుకోసం 2024- 25 ఆర్థిక సంవత్సరానికి ము నుగోడు నియోజకవర్గానికి రూ.22.42 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఇందులో కేంద్రప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం వాటాగా నిధులు అందించనున్నాయి. ఈ పథకానికి కేవలం మహిళా రైతులే అర్హులు. 50 శాతం రాయితీపై వ్యవసాయానికి అవసరమైన పనిముట్లు, యంత్ర పరికరాలను సరఫరా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయిస్తూ అందుకు అవసరమైన నిబంధనలు వెలువరించింది. 2016- 17 ఆర్థిక సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం వ్యవసాయశాఖలో యాంత్రీకరణ పథకాన్ని నిలిపివేసింది. దీంతో వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేయలేక రైతులు వివిధరకాలుగా ఇబ్బందులకు గురయ్యారు. రైతులతో పాటు రైతు సంఘాలు నిలిపేసిన యంత్రలక్ష్మి పథకాన్ని పునరుద్ధరించాలని పలుమార్లు విన్నవించటంతో ప్రభుత్వం స్పందించింది. యాంత్రీకరణ పథకంలో వ్యవసాయ పనిముట్లు, పరికరాలకు అవసరమైన నిధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

దరఖాస్తు ప్రక్రియ..


ఈ నెల 25వ తేదీ నుంచి మహిళా రైతుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. అర్హులైన మహిళా రైతుకు సంబంధించిన ఫొటో, ఆధార్, పట్టాపాసు పుస్తకంతో పాటు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు జత చేసి వ్యవసాయ కార్యాలయాల్లో వ్యవసాయాధికారి, విస్తరణ అధికారులకు దరఖాస్తులను అందజేయాలి. అధికారులు పరిశీలించిన అనంతరం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తారు.

మునుగోడుకు కేటాయించిన యాంత్రీకరణ పరికరాల వివరాలు

మాన్యువల్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు	34
పవర్ స్ప్రేయర్లు	34
రోటోవేటర్లు	20
సీడ్ ఫెర్టిలైజర్ డ్రిల్	8
కల్టివేటర్లు	20
బండ్ ఫార్మర్ (బోదెల తయారీ)	1
బండ్ ఫార్మర్ (పీటీవో)	1
పవర్ వీడర్	1
బ్రష్ కట్టర్	1
పవర్ టిల్లర్	1
గడ్డి కట్టే యంత్రం	1

మొత్తం 11 రకాల యాంత్రీకరణ పరికరాలు కలిపి 122 యూనిట్లు మంజూరయ్యాయి.

యాంత్రీకరణతో రైతులకు ఉపయోగం



మారుతున్న కాలంలో సాగు విధానాలు మార్పు చేయటం ద్వారా పంటలు అధిక దిగుబడులతో లాభాలు గడించవచ్చు. అందుకు అనువుగా ముందుకు సాగాలి. సాగులో కూలీల ప్రభావం ఉన్న నేపథ్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం రైతులుకు ఎంతగానో దోహదపడుతోంది. ప్రధానంగా పేద రైతులు ఈ పథకం వల్ల లబ్ధి పొందనున్నారు. అర్హులైన మహిళా రైతులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలి.

\- బి. వేణుగోపాల్ ఏడీఏ, మునుగోడు

50 శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలు

నార్కట్‌పల్లి, చండూరురూరల్, కట్టంగూర్, శాలిగౌరారం, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మహిళా రైతులకు 50శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లను అందజేయనున్నట్లు నార్కట్‌పల్లి, చండూరు, కట్టంగూరు, శాలిగౌరారం ఏవోలు గౌతమ్, చంద్రిక, గిరిప్రసాద్, సౌమ్య శృతి తెలిపారు. బ్యాటరీ చేతి పంపు స్ప్రేయర్, పవర్ నాస్ సాక్ స్ప్రేయర్, రోటవేటర్ జనరల్, సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్, డిస్క్ హరో, కల్టివేటర్, ఎంబీ నాగలి, కేజ్ వీల్స్, రోటో పడ్లర్, బండ్ ఫార్మర్లను రాయితీపై అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళా రైతులు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్, ట్రాక్టర్ ఆర్సీ జీరాక్స్ (ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే), పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో ఈనెల 26వ తేదీ లోపు వ్యవసాయ కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు మహిళా రైతుల పేరు మీద ఉన్న వారే అర్హులని పేర్కొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి

మర్రిగూడ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): చండూరులో ఈ నెల 26న జరిగే టీయూడబ్ల్యూజే, ఐజేయూ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే, ఐజేయూ మండల అధ్యక్షుడు ఆకుల రఘుమయ్య అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చండూరులో జరిగే సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, ఇళ్ల మంజూరుపై పలు అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే వేముల వీరేశం



పామనగుండ్లలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న వేముల వీరేశం

కట్టంగూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని పామనగుండ్ల గ్రామంలో సోమవారం ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావ్, మాజీ జడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణ, జీపీ కార్యదర్శి జయసుధ, నాయకులు కొరిమి యాదగిరి, అనిల్‌రెడ్డి, ధర్మారెడ్డి, శివ, రాజు, వీరస్వామి పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం



ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండరూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. సీపీఎం పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్భాటంగా హామీలు చేసి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రూ. 12 వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసి, గ్రామీణ ప్రాంతాల్లో అనేక కొర్రీలు పెట్టి ఇవ్వడం లేదని అన్నారు. భూమిలేని పేదలు పట్టణాల్లో ఉంటే పేదలు కారా అని ఆయన ప్రశ్నించారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, లాటరీ ద్వారా ఎంపికైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం, దండంపల్లి సత్తయ్య, ఎండీ సలీం, తుమ్మల పద్మ, కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, సరోజ, మైల యాదయ్య, కోట్ల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలి



శాలిగౌరారంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

శాలిగౌరారం, మర్రిగూడ, నార్కట్‌పల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి శ్వేత అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. వారాలపైబడి ఎడతెరిపి జ్వరం రావడం, దగ్గు లాంటి లక్షణాలు ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పాల్వాయి వెంకటేష్, డాక్టర్ వాసవి, పీహెచ్ రాములమ్మ, సూపర్‌వైజర్ దయామణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● మర్రిగూడలో డాక్టర్లు శంకర్‌నాయక్, దీపక్ మాట్లాడుతూ టీబీ అంతం మనందరి వంతమని పేర్కొన్నారు. మర్రిగూడలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు అరుంధతి, విప్లవ, సూపర్‌వైజర్ సైదులు, ప్రేమ్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లిలో పీహెచ్‌సీ వైద్యాధికారి విజయ్‌కుమార్ మాట్లాడు తూ క్షయవ్యాధి నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. 2024 సం వత్సరానికి సంబంధించి క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి వారికి చికిత్సలు అందజేయడంలో ప్రతిభను ప్రదర్శించిన ఆశా కార్యకర్తలు బుర్రి ధనమ్మ, బండారు సంధ్య, బొల్లెద్దు శ్యామలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ పర్యవేక్షకులు టి.మధుసూదన్, వెంకటమ్మ, ఆయుష్ డాక్టర్ సల్మా సుల్తానా, ఎల్‌టీ సైదులు, యాదగిరి ఆశా కార్యకర్తలు బి.నాగమ్మ, జె.స్వప్న, సరిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఇదెట్టా?

(5వ పేజీ తరువాయి)

266లో ఏర్పాటు చేసిన వెంచర్‌కు 2021లో ఇచ్చిన నక్షాలో రెండు రకాల రోడ్లు ఉన్నాయని సూచించిన జిల్లా ల్యాండ్ సర్వే విభాగం అధికారులు, 336 సర్వేనెంబర్‌లో చేసిన వెంచర్‌కు 2024లో ఇచ్చిన నక్షాలో ఒకే రోడ్డు ఉన్నట్లు చూపారు. 266 సర్వేనెంబర్‌లో 266/లు లో ఉన్న 20గుంటల భూమి వెంచర్‌కు ఇవ్వలేదని, తమ భూమిని అక్రమమార్గంలో వెంచర్ నిర్వాహకులు కలిపేసుకున్నారని, వారితో కుమ్మక్కవడం వల్లే ల్యాండ్ సర్వే విభాగపు అధికారులు ఇలా తమ భూమి నుంచి రెండో రోడ్డు వెళ్తోందని నక్షాలో పేర్కొన్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అదే ల్యాండ్ సర్వే విభాగపు అధికారి ఇంకో వెంచర్‌కు నక్షా ఇచ్చిన సమయంలో ఒకే రోడ్డును సూచించారని, వెంచర్ నిర్వాహకుల ప్రయోజనాల కోసం లేని రోడ్డు సృష్టించారని, తమకు న్యాయం చేయాలని బాధితులు కలెక్టర్‌కు విన్నవించారు. వాస్తవానికి ఇక్కడ రెండో రోడ్డు లేనే లేదు. 20గుంటల భూమి హద్దులు దాటాక ఈ రోడ్డు ఉన్నట్టు ఎక్కడా రికార్డుల్లో నమోదు కాకపోవడమే సర్వేవిభాగం తప్పుడు నివేదిక ఇచ్చినట్టు తెలుతోంది. ఈ భూమి కోసం హైకోర్టులో రిట్‌పిటిషన్ వేయగా, అందుకు సమాధానంగా సమర్పించిన అఫిడవిట్లలోనూ ఒకే రోడ్డును సూచించారని, ఇక్కడ మాత్రం వెంచర్ నిర్వాహకుల కోసం లేని రోడ్డును నక్షాలో పొందుపరచారని బాధితులు గొల్లపూడి జర్మియాస్, గొల్లపూడి జోసఫ్ ఆరోపిస్తున్నారు.

20గుంటల భూమి కోసం ధరణిలో డబుల్ రిజిస్ట్రేషన్లు

సర్వేనెంబర్ 266/లులో 20 గుంటల భూమి ఆర్వోఆర్-1ఏ రికార్డు ప్రకారం గొల్లపూడి రాజయ్య వారసుడు పాపయ్య పేరున అనువంశిక ఆస్తిగా నమోదైంది. 2018-19వరకు అదే పేరు పహాణీలో ఉంది. 2018-19లో ధరణి పోర్టల్ పహాణీల్లోనూ పట్టాదారుడిగా గొల్లపూడి పాపయ్య పేరుతోనే ఉండగా, డిజిటల్ సంతకం మాత్రం పెండింగ్‌గా నమోదైంది. అప్పటికే పాపయ్య మృతిచెందడంతో డిజిటల్ సంతకం కాలేదు. అప్పటికే ఈ ప్రాంతంలో రియల్‌ఎస్టేట్ దూకుడుమీద ఉండడంతో ఈ భూమి చుట్టూ ఉన్న భూమిని సేకరించిన రియల్ వ్యాపారులు దీనిపై భూమిపై కన్నేసి వారసులను సంప్రదించారు. వారు విక్రయించేది లేదని తేల్చిచెప్పడంతో అడ్డదారుల్లో స్వాధీనంచేసుకునే ప్రయత్నం చేశారు. అందులో భాగంగా 2020లో పాపయ్య కుమార్తె లిల్లీగ్రేస్ పేరున ఈ భూమిని మారుస్తూ ధరణిలో నమోదు చేశారు. ఆ తదుపరి వెంటనే 2020 జూన్‌లో లిల్లీగ్రేస్ నుంచి రియల్ వ్యాపారులు ఈ భూమికి సంబంధించి ఏజీపీఏ పొందగా, దీనికి వ్యతిరేకంగా ఇతర వారసులు గొల్లపూడి శౌరయ్య, గొల్లపూడి జర్మియాస్, గొల్లపూడి జోసఫ్ తదితరులు నల్లగొండలోని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆశ్రయించారు. సదరు భూమి లావాదేవీ నిలిపివేయాలని కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. 2020, మార్చి 10వరకు ఇంజక్షన్ ఆర్డర్ ఉండటంతో ఈ భూమిపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించవద్దని కోరుతూ తహసీల్దార్‌కు వారసులు వినతిపత్రం ఇచ్చారు. దీన్ని పరిగణనలోకి తీసుకోకుండా తహసీల్దార్ తిరిగి 2020 డిసెంబరులో లిల్లీగ్రేస్ నుంచి ఇద్దరు రియల్ వ్యాపారులకు ధరణి పోర్టల్‌లో పట్టామార్పిడి చేశారు. విషయం తెలుసుకున్న గొల్లపూడి జర్మియాస్ తదితరులు అప్పటికీ ఈ పట్టామార్పిడిని రద్దు చేయాలని, సర్వే నెంబర్‌ను బ్లాక్‌లో ఉంచాలని మళ్లీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. అయినా 2021లో బీసం నరసింహ పేరున ఉన్న ఇదే భూమిలోని 10గుంటలను వాజిద్ పేరున అప్పుడు బాధ్యతల్లో ఉన్న మరో తహసీల్దార్ పట్టా మార్పిడి మార్చారు. ఈ పట్టాలో బైనెంబర్ ఉండగా, కొత్త పట్టాలో దాన్ని పొందుపరచాల్సి ఉండగా, ఈ విషయాన్ని విస్మరించి, ఒక సందర్భంలో హైఫన్ పెట్టి వదిలేయగా, మరో సందర్భంలో ఖాళీ బ్రాకెట్ వేసి వదిలేశారు.

కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

చిట్యాల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి శ్రవణ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.రెండు లక్షల ఆర్థికసాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శ్రవణ్‌కుమార్ మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు జడల చినమల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, ఇబ్రహీం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నార్కట్‌పల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న అన్నారు. ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించాల్సిన చలో హైదరాబాద్‌కు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందరర్భంగా బయ్యన్న మాట్లాడుతూ ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

● మర్రిగూడ: ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలంటూ అసెంబ్లీకి వెళ్తున్న ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బలవంతపు అరెస్టులు ఆపలేరని, ప్రభుత్వం గమనించాలన్నారు.

కనగల్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ తమను పోలీసులు అరెస్ట్ చేయటం అప్రజాస్వామికమన్నారు. పోలీసుల అరెస్టను వారు ఖండించారు. అరెస్ట్ అయిన వారిలో కట్ట స్వర్ణ, దేవి, సైదమ్మ, పద్మ, రాధ, సుజాత, సైదమ్మ, అంజమ్మ, నిర్మల పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

చిట్యాల, మార్చి 24, (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య విమర్శించారు. చిట్యాల తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా పూర్తిస్థాయిలో అమలు చేయాలని, వృద్ధాప్య పెన్షన్ మొత్తం పెంచాలని, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని కోరారు. వరి పంట ఎండిన రైతులకు ఎకరానికి రూ. 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పాముగనుల్ల అచ్చాలు, కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను, బొబ్బల సుధాకర్‌రెడ్డి, ఐతరాజు నర్సింహ పాల్గొన్నారు.

● మర్రిగూడ: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయడం తగదని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలవుతున్నా గ్రామాల్లో పేదలకు ప్రజాపాలన సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజాసమస్యలపై సీపీఎం పోరాటం చేస్తుందన్నారు. అనంతరం ప్రజా సమస్యలపై వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌కు అందజేశారు. సమావేశంలో చేతి వృత్తుల సంఘం మండల చైర్మన్ తలోజి రామలింగాచారి, నీలకంఠ రాములు, యాదయ్య, వెంకటయ్య, మల్లయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.130	200	220
సూర్యాపేట	రూ.105	170	200
నల్లగొండ	రూ.110	180	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.0 । కనిష్ఠం 21.0

నిర్భయంగా..
ఉన్నది ఉన్నట్లుగా..
అదీ ఆంధ్రజ్యోతి స్పెషల్

- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పత్రిక అగ్రస్థానంలో నిలవాలి
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- ఘనంగా 'ఆంధ్రజ్యోతి' కార్ అండ్ బైక్ రేస్ యూనిట్ డ్రా

విజేతలు వీరే..

ప్రథమ బహుమతి : ఏలుగూరి కార్తీక్, సూర్యాపేట జిల్లా
ద్వితీయ బహుమతి : చిలువేరు వెంకటేశం, చిలుకూరు
తృతీయ బహుమతి : పొనుగోటి శంకర్‌రావు, నల్లగొండ



డ్రా తీస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి, పక్కన బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్‌రావు

కన్సొలేషన్ బహుమతుల విజేతలు 7లో..

నల్లగొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): భయం లేకుండా, ప్రజా సమస్యలే ఎజెండాగా 'ఆంధ్రజ్యోతి' పత్రిక ముందుకు సాగుతోందని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్రస్థానానికి చేరుకోవాలని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వంలో, ప్రతిపక్షంలో ఎవరు న్నా భయపడకుండా వెనకడుగు వేయకుండా, ఉన్నది ఉన్నట్లు రాయడం 'ఆంధ్రజ్యోతి' స్పెషల్ అని కొనియాడారు. 22వ వార్షికోత్సవ పురస్కారంలో భాగంగా సోమవారం నల్లగొండ 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో కార్ అండ్ బైక్ రేస్ డ్రా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు డ్రా తీసి విజేతలు కార్తీక్, వెంకటేశం, శంకర్‌రావుకు ఫోన్‌ద్వారా మంత్రి సమాచారం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ దినపత్రికగా వెలుగొందుతూ అత్యధిక సర్క్యులేషన్‌తో ప్రజల ఆదరాభిమానాలను చూరగొనడం సంతోషకరమన్నారు. ప్రతి ఏటా అక్కా, చెల్లెమ్మలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించడంతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పాఠకులకు కోటి రూపాయల బహుమతులు అందజేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొంటూ 'ఆంధ్రజ్యోతి' ఎండీ రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. కార్ అండ్ బైక్ రేస్ కార్యక్రమాన్ని సర్క్యులేషన్‌లో భాగంగా డ్రా ద్వారా పాఠకులకు బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. త్వరలోనే సిల్వర్ జూబ్లీ ఉత్సవాలతో, డైమండ్ ఉత్సవాలు నిర్వహించుకుని 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక ఇదేవిధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 'ఆంధ్రజ్యోతి' నల్లగొండ బ్రాంచ్ మేనేజర్ దాసరి చంద్రశేఖర్‌రావు, బ్యూరో ఇన్‌చార్జి చల్లా సాంబశివారెడ్డి, డిప్యూటీ మేనేజర్ ఆందోజు కృష్ణమాచారి, కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఏసీపం ఉన్నం భాస్కర్‌రావు, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ కుర్రె రవికుమార్, నల్లగొండ పీసీ ఇన్‌చార్జి పులిమామిడి మహేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

నేను మంత్రి కోమటిరెడ్డిని..

విజేతలతో ఫోన్‌లో ఉల్లాసంగా సంభాషణ

హలో.. నేను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మాట్లాడుతున్నా.. మీకు ఉగాది సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' తరఫున బహుమతి ఇవ్వాలని అనుకుంటున్నా.. అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డ్రా విజేతలతో ఫోన్‌లో మాట్లాడి ఉత్సాహపరిచారు. నల్లగొండ యూనిట్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు డ్రా తీసిన అనంతరం విజేతలకు మంత్రి ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపి సరదాగా సంభాషించి వారిని సంతోషపరిచారు. ప్రథమ బహుమతి విజేతకు మోటార్ బైక్, ద్వితీయ బహుమతి 185 లీటర్ల ఫ్రిడ్జ్, తృతీయ బహుమతి 32 అంగుళాల టీవీని 'ఆంధ్రజ్యోతి' తరఫున అందిస్తామని చెప్పి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బహుమతులను కూడా తానే స్వయంగా అందజేస్తానని అన్నారు.



విజేతతో ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి

ధాన్యం కొనుగోలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ఆర్జాలబావిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, తిప్పర్తి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలులో జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, తిప్పర్తి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం సన్నధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. సన్నధాన్యానికి ఇస్తున్న రూ.500 బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యాసంగిలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, ధాన్యం రాకను బట్టి అవసరమైతే మరిన్ని కేంద్రాలు పెంచుతామన్నారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉగాదిన హుజూర్‌నగర్‌లో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయ సముద్రం ద్వారా ఎల్లారెడ్డిగూడెం వరకు సాగునీరు అందిస్తున్నామని శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా ఏఎమ్మార్పీ నుంచి నీరు తీసుకురానున్నామని తెలిపారు. బ్రాహ్మణవెల్లెంల పూర్తిచేసి మర్రిగూడెం చెరువుకు నీరిస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, గత ఏడాది సన్న ధాన్యం 45వేల మెట్రిక్ టన్నులు సేకరించగా, రైతులకు రూ.22కోట్లు బోనస్‌గా చెల్లించామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి హరీష్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, డీసీవో పత్యా నాయక్, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, జేడీఏ శ్రవణ్‌కుమార్, ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, నాగరత్నంరాజు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:34 (మంగళవారం సాయంత్రం)
సహర్: 4:54 (బుధవారం ఉదయం)

పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి



ఆలయంలో పూజల్లో పాల్గొన్న సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి

తిరుమలగిరి(సాగర్), మార్చి 24(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా వచ్చే పండుగలను, జాతరలను ప్రశాంత వాతావరణంలో కులమతాలకు అతీతంగా నిర్వహించుకోవాలని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని బోయగూడెం గ్రామంలో నిర్వహించిన యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మతల్లి, ముత్యాలమ్మ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో పర్యటించి అక్కడి వారితో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు ఇళ్లను నిర్మించాలని స్థానికులు కోరగా అర్హులైన పేదలకు గ్రామంలో ఇంటి స్థలాలను పంపిణీ చేయడంతోపాటు ఇందిరమ్మ ఇళ్లను కూడా నిర్మించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, గడ్డం సాగర్‌రెడ్డి, నెమలి శ్రీధర్‌రెడ్డి, గోదల వెంకట్‌రెడ్డి, పృథ్వీ, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇదెట్లా?



మునుగోడులో నల్లగొండ-చౌటుప్పల్ ప్రధాన రహదారి వెంట మరో రోడ్డు ఉందంటూ పేర్కొన్న భూమి ఇదే

ఆంధ్రజ్యోతి పరిశీలన

- ఓ వెంచర్ కోసం లేని రోడ్డును సృష్టించారు
- రికార్డుల్లో వేర్వేరుగా నక్షాలు
- రియల్ అక్రమాలకు అధికారుల వత్తాసు!
- రూ.2కోట్ల విలువైన భూమి కబ్జాచేసిన వెంచర్ నిర్వాహకులు?
- కోర్టు ఆదేశాలు ధిక్కరించి రెండుసార్లు రిజిస్ట్రేషన్

నల్లగొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): రియల్ ఎస్టేట్ వెంచర్ నిర్వాహకుల ప్రయోజనాల కోసం రోడ్డు పక్కన మరో రోడ్డును సృష్టించారు. ఒకే రోడ్డుకు ఇరువైపులా ఉన్న వెంచర్లలో ఒక వెంచర్‌కు ఒక రోడ్డే ఉన్నట్టు చూపించగా, మరో వెంచర్‌కు మాత్రం రెండు రోడ్లు ఉన్నట్టు చూపారు. వెంచర్‌కు అడ్డుగా ఉన్న 20గుంటల భూమిని వెంచర్ నిర్వాహకులు కలిపేసుకునేందుకు అవసరమైన అక్రమతతంగానికి ల్యాండ్ సర్వే విభాగం, రెవెన్యూ విభాగ అధికారులు సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. కోర్టు ఉత్తర్వులను సైతం బేఖాతరు చేస్తూ రియల్ వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేందుకు ఒకటి కాదు రెండుసార్లు ధరణిలో రిజిస్ట్రేషన్లు చేసి అడ్డగోలు వ్యవహారానికి అండగా నిలిచారు. జిల్లాలోని మునుగోడు పట్టణ శివారులో నల్లగొండ-చౌటుప్పల్ రహదారికి వెంట ఉన్న వెంచర్లు ఈ అక్రమ దందాకు తెరతీయగా, రూ.2కోట్ల పైచిలుకు విలువచేసే 20గుంటల భూమిని అక్రమంగా కాజేసేందుకు నడిపిన వ్యవహారంలో అధికారులు అక్రమార్కులకు సహకరించారని భూ బాధితులు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో అక్రమార్కుల డొంక కదులుతోంది.

వేర్వేరు వెంచర్లకు వేర్వేరుగా రికార్డులు

మునుగోడు మండల కేంద్రం శివారులో నల్లగొండ నుంచి చౌటుప్పల్‌కు వెళ్లే ప్రధాన రోడ్డుకు ఎడమవైపున సర్వేనెంబర్ 266లో 2.14 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో వేర్వేరు పట్టాదారులు ఉండగా, ఇక్కడ రియల్ వ్యాపారులు వెంచర్ చేశారు. ఇదే రోడ్డుకు కుడివైపున ఉన్న 336 సర్వేనెంబర్‌లో మరో వెంచర్ ఏర్పాటు చేశారు. వీటికి సంబంధించిన డీటీసీపీ లేఅవుట్ అనుమతుల నిమిత్తం సర్వేనెంబర్..

-మిగతా 8వ పేజీలో...

విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు

ఈ అక్రమాలతో తమకు వారసత్వంగా దక్కాల్సిన 20గుంటల భూమిని కోల్పోయామని, తమ భూమిని ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ బాధితులు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఐజీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న విజిలెన్స్ అధికారులు విచారణ నిర్వహించి బాధితులకు భూమిని అప్పగించాలని సీసీఎల్‌ఏను ఆదేశించారు. సీసీఎల్‌ఏ సూచనల మేరకు కలెక్టర్ విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చండూరు ఆర్డీవో, మునుగోడు తహసీల్దార్ ఈ భూ వ్యవహారంపై లోతుగా విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ మొత్తం తతంగంలో జిల్లా ల్యాండ్ సర్వే విభాగం అధికారులు, మునుగోడు తహసీల్దార్లుగా గతంలో పనిచేసిన అధికారుల వరుస తప్పిదాలను గుర్తించి నివేదిక సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది. ఈ నివేదిక మళ్లీ సీసీఎల్‌ఏ ద్వారా విజిలెన్స్‌కు చేరితే ఈ అక్రమాల్లో భాగస్వాములైన అధికారులపై, ఉద్యోగులపై చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. మరోవైపు ఈ వెంచర్‌పై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, అక్రమాలు నిర్ధారణ జరిగితే డీటీసీపీ అనుమతులు రద్దు చేయాలని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ నుంచి జిల్లా పంచాయతీ అధికారికి సైతం ఆదేశాలు వచ్చాయి.

'ప్రజావాణి' ఫిర్యాదులను పరిష్కరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



దరఖాస్తులు తీసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. సుమారు 100 మంది సమస్యల పరిష్కారంకోసం దరఖాస్తులు అందజేశారు. ఈ దరఖాస్తుల్లో ఎప్పటిలాగే ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, పెన్షన్ మంజూరు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. 'ప్రజావాణి' దరఖాస్తులు అన్ని స్థాయిల్లో జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే స్పష్టంగా ఫిర్యాదు దారుకు తెలియజేయాలన్నారు. తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకు గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఇదివరకే ఆదేశించామని తెలిపారు. ముఖ్యంగా రంగుండ్ల తండాలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 10 మీటర్ల లోతులో వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, 10హెచ్‌పీ సోలార్ పంప్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ నల్లాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ నిర్మాణం, లైబ్రరీ, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎంఎస్‌ఎంఈ కింద ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డెమాన్‌స్ట్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రంగుండ్లలో చేపట్టే పనులు ఇతర గిరిజన గ్రామాల్లో చేపట్టేలా మోడల్‌గా నిలవాలన్నారు. 52 గిరిజన గ్రామాల్లో ఈ పథకాన్ని అమలు చేసే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఇన్‌చార్జి డీఆర్‌వో వై.అశోక్‌రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ పాల్గొన్నారు.

సాగర్ ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం



సాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సిబ్బందితో కాయకల్ప బృందం

నాగార్జునసాగర్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఉన్న కమలా నెహ్రూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సోమవారం కాయకల్ప బృందం సభ్యులు పరిశీలించారు. రాష్ట్రంలోని వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా, ఏరియా ఆసుపత్రులను ఈ బృందం ప్రతి ఏటా సందర్శించి పరిశీలిస్తుంది. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి, ఆసుపత్రి పరిసరాలను, పరిశుభ్రతను, నిర్వహణను సిబ్బంది విధులను తనిఖీ చేసి నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఆసుపత్రులను ఎంపిక చేసి ప్రోత్సాహకాలను అందజేస్తారు. ఆ తర్వాత జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. అందులో భాగంగా డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాయకల్ప బృందం సాగర్ ఏరియా ఆసుపత్రిని పరిశీలించింది. వారి వెంట సీఎంవో డాక్టర్ హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

'పోడు' రైతులకు రుణాలు ఇవ్వాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికి బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య, కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమాతో పాటు జాబ్‌కార్డు కలిగిన కార్మికులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ప్రతీ కుటుంబానికి రూ. 12,500 ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికీ ఇవ్వలేదని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇస్తామని చెప్పి అవి కూడా ఇవ్వలేదని అన్నారు. గతంలో పోడు భూములకు బ్యాంకు రుణాలు ఇచ్చిందని, ఇప్పుడు ఆన్‌లైన్‌లో వస్తలేదని బ్యాంకు వాళ్లు తిరస్కరిస్తున్నారని అన్నారు. బ్యాంకు గైడ్‌లైన్స్ ప్రకారం పోడు భూముల్లో రైతులు పంటలు వేసుకున్నట్లు తహసీల్దార్ సర్టిఫై చేస్తే రుణాలు ఇవ్వవచ్చని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కావలి కృష్ణయ్య, శంకర్, దేవయ్య, సత్యనారాయణచారి, మోతిలాల్, సాయిలు, నగేష్, రామస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

27న ఉపాధి హామీ ఓపెన్ ఫోరం

డిండి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై మండలకేంద్రంలో ఈ నెల 27న ఓపెన్‌ఫోరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 17 నుంచి 26వ తేదీ వరకు గ్రామాల్లో 14వ విడత సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

50శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు

డిండి, తిరుమలగిరి(సాగర్) మార్చి 24(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్‌ఎంఏఎం పథకం ద్వారా 50శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేయనున్నట్లు డిండి వ్యవసాయ అధికారి రెహానా, తిరుమలగిరి(సాగర్) ఏవో హర్షిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుతోపాటు భూమి పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, ట్రాక్టర్ ఆర్సీ జిరాక్స్‌తోపాటు పాస్‌ఫొటో జతచేసి ఈనెల 31వరకు అందజేయాలని కోరారు.

సమీకృత యోగం లేదా?

● వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌కు శంకుస్థాపన చేసి రెండేళ్లు ● ఆగిన పనులు.. బిల్లు కోసం కాంట్రాక్టర్ ఎదురుచూపు




నిలిచిన వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ పనులు

హాలియా, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): హాలియా మునిసిపాలిటీలో వెజ్, నాన్‌వెజ్ సమీకృత మార్కెట్‌కు శంకుస్థాపన చేసి రెండేళ్లు గడుస్తోంది. వెజ్, నాన్‌వెజ్ ఒకే దగ్గర విక్రయించేలా ఎడమ కాల్వ పక్కన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి మార్కెట్ కోసం సుమారు రూ.2కోట్లతో రెండేళ్ల క్రితం శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి పనులు నత్తనడకన కొనసాగడంతో పూర్తికాక రూ.1.30 కోట్ల మేర సదరు కాంట్రాక్టర్ పనులు చేశారు. ఇప్పటివరకు బిల్లు రాకపోవడంతో పనులు ఆపేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మార్కెట్ పనులు ఆగిన విషయాన్ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి దృష్టికి వెళ్లింది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయవద్దని దశల వారిగా పూర్తి చేయాలని సూచించారు. రూ.1.30 కోట్ల పనుల వరకు ఎంబీ రికార్డ్ చేసినా వారికి ఇంకా బిల్లులు రాకనే.. పనులు మొదలు పెట్టక నిర్మాణం ఆగి ఉంది.

రోడ్ల పక్కన విక్రయాలు.. ట్రాఫిక్‌కు ఇబ్బందులు

మరో వైపు హాలియా పట్టణంలో ప్రధాన రహదారుల వెంట కూరగాయలు, చేపలు, మటన్ విక్రయించడంతో తరుచూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతూ వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు సాగర్ రోడ్డులో చేపల విక్రయదారులు రోడ్డువెంటే చేపలను శుభ్రపరచడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ప్రధాన కూడల్లో కూరగాయల విక్రయంతో తరుచూ ట్రాఫిక్ జామ్ అవుతోంది. అన్ని విక్రయాలు ఒకే చోట ఉంటే సౌకర్యంగా ఉంటుందని, ఇప్పటికైనా సమీకృత మార్కెట్‌ను త్వరిత గతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

కూరగాయల సంతతో ఇబ్బందులు పడుతున్నాం



అంగడిబజార్‌లో రోడ్డు పక్కనే కూరగాయలు విక్రయిస్తుండడంతో మేము అక్కడి నుంచి ఇళ్లకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నాం. ప్రతి ఆదివారం ఇరువైపులా విక్రయాలతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. బైక్ వెళ్లే పరిస్థితి ఉండదని, రోడ్డును ఇరువైపులా ఆక్రమించడంతో ఇబ్బందులు పడుతున్నాం.

● వాసుదేవుల పుల్లారెడ్డి, రిటైర్డ్ టీచర్, అంగడిబజార్

70 శాతం పనులు పూర్తయ్యాయి



హాలియాలో నిర్మిస్తున్న వెజ్, నాన్‌వెజ్ సమీకృత మార్కెట్ పనులు 70 శాతం పూర్తయ్యాయి. ఈ పనుల కోసం ప్రభుత్వం రూ.2కోట్లు కేటాయించగా రూ.1.30 కోట్ల మేర పనులు మేర పూర్తయినట్లు ఎంబీ రికార్డ్ చేశాం. త్వరలోనే వారికి బిల్లులు మంజూరు అవుతాయి. మిగితా పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తాం.

● రామదుర్గారెడ్డి, హాలియా మునిసిపల్ కమిషనర్.

ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు సబ్‌కలెక్టర్ సన్మానం



ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను సన్మానిస్తున్న సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్‌ను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సోమవారం తన కార్యాలయంలో సన్మానించారు. సంత్‌సేవాలాల్ చిత్రపటాన్ని బహూకరించారు. డీఈఏవో శ్రీనివాసశర్మ, తహసీల్దార్లు హరిబాబు, జవహర్‌లాల్, పుష్పలత, సురేష్, ఎంపీడీవో శేషగిరిశర్మ, ఏవో సైదానాయక్, ఆర్‌ఐ రామకృష్ణ, సత్యనారాయణ, ఎంఈవో బాలాజీనాయక్, బాలు నాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, గాజుల శ్రీనివాస్‌కుమార్, బొంగర్ల వినోద్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను సాగర్ హిల్‌కాలనీలో మాజీ ఎంపీటీసీ హచ్చునాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చర్క యాదగిరి, లాలు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కాంప్లెక్స్ ఆస్తిపన్ను బకాయి చెల్లించాలి



విలేకరులతో మాట్లాడుతున్న వస్కుల మట్టయ్య

మిర్యాలగూడ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ మునిసిపల్ ఎన్టీఆర్ కాంప్లెక్స్ ఆస్తిపన్ను అద్దె బకాయిలు వసూలు చేయాలని ఎంసీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. గ్రీవెన్స్‌లో సోమవారం ఆయన వినతిపత్రం వినతిపత్రం అందజేశారు. దుకాణ సముదాయం మొదటి అంతస్తు దుకాణాలు వేలం వేసి నిరుద్యోగులకు కేటాయించాలన్నారు. ప్రైవేట్ నివాసాల ఆస్తిపన్ను వసూలు విషయంలో అధికారులు చూపిస్తున్న శ్రద్ధ మునిసిపాలిటీకి చెందిన దుకాణాల బకాయిల వసూలు విషయంలో చూపడం లేదన్నారు. పదేళ్ల క్రితం నిర్మాణం పూర్తయిన దుకాణ సముదాయం మొదటి అంతస్తులో 99 దుకాణాలను అద్దెకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో మునిసిపాలిటీ రూ. కోట్లలో ఆదాయం కోల్పోతోందన్నారు. ఆయన వెంట నాయకులు పోతుగంటి కాశీ, శ్రీనివాస్, రాజేష్ తదితరులు ఉన్నారు.

రాజీవ్ యువవికాసం దరఖాస్తు గడువు పెంచాలి

మిర్యాలగూడ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు పెంచాలని ఆల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహ్మద్ ఉమర్ కోరారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి పొందేందుకు రూ.లక్ష నుంచి రూ.4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించేందుకు ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించిందని, ఏప్రిల్ 5వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని గడువు విధించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు రుణాలు అందిస్తామని దరఖాస్తులు స్వీకరించినా అనేకమందికి మంజూరు చేయలేదన్నారు. ఆ దరఖాస్తులు ఆన్‌లైన్‌లోనే ఉన్నాయన్నారు. ఇప్పుడు రాజీవ్ యువవికాసం కింద దరఖాస్తు చేసుకుంటే గత ప్రభుత్వంలో లబ్ధి పొందినట్లు ఆన్‌లైన్ దరఖాస్తు అప్‌లోడ్ కావడం లేదన్నారు. గతంలో రుణం పొందని నిరుద్యోగులకు లబ్ధిచేకూరేలా చూడాలని కోరారు.

ఆస్తి పన్నులు చెల్లించకుంటే దుకాణాలు సీజ్



దుకాణాన్ని సీజ్ చేస్తున్న మునిసిపల్ అధికారులు

దేవరకొండ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): వాణిజ్య సముదాయాలు, గృహాల ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించకుంటే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని దేవరకొండ మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ రాకేష్, శానిటరి ఇన్‌స్పెక్టర్ పంతంగి శంకర్ అన్నారు. సోమవారం దేవరకొండ మునిసిపాలిటీ పరిధిలోని చేనేత సహకార సంఘం కాంప్లెక్స్ బకాయి రూ.2.54లక్షలు ఉండడంతో పలుసార్లు సూచనలు చేసినా చెల్లించకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఉద్యోగులకు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. వారి వెంట వార్డు ఆఫీసర్ మల్లయ్య, మున్సిపల్ ఉద్యోగులు చీదెళ్ల రవి, శరత్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

న్యాయవాదులపై దాడులు అరికట్టాలి



దేవరకొండలోని కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

దేవరకొండ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ చంపాపేటలో న్యాయవాది ఇజ్రాయిల్‌పై దాడిచేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. దేవరకొండలో కోర్టు విధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో సోమవారం కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఇటీవల న్యాయవాదులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయన్నారు. న్యాయవాదులపై దాడిచేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ముస్తాక్, లలిత, పుష్పలత, కనకదుర్గ, రాజశేఖర్, రమావత్ రమేష్, ఎర్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్ట్

దామరచర్ల, మార్చి 24(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో హైద్రాబాద్ కమిషనరేట్‌కు వెళ్తున్న మండలంలోని ఆశా వర్కర్లను, సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్‌ను వాడపల్లి పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆశాలు కోరుతుంటే ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ అరెస్టు చేస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో ఆశాలకు రూ.18వేల వేతనం అందించాలన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, ఆశ కార్యకర్తలు, సీఐటీయూ నాయకులు ఉన్నారు.



పోలీస్‌స్టేషన్ వద్ద నినాదాలు చేస్తున్న ఆశ కార్యకర్తలు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్సీ



కార్యకర్తలకు బీఆర్ఎస్ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), మార్చి 24(ఆంధ్రజ్యోతి): హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి అన్నారు. మండలంలోని బోయగూడెంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం చేపట్టగానే రూ.2లక్షల వ్యవసాయ రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ, ప్రతి వ్యవసాయ సీజన్‌కు ఎకరానికి రూ.7,500 రైతు భరోసా తప్పకుండా అమలు చేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు హామీలను గుప్పించారన్నారు. నేటికీ రూ.2లక్షల రుణమాఫీ చేయకపోగా ఇటీవల శాసనసభలోనే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రూ.2లక్షలకు పైగా ఉన్న రుణం ఉన్న రైతులకు ప్రభుత్వం మాఫీ అమలు చేయబోదని చెప్పడం దారుణమన్నారు. ఇప్పటివరకు మూడు ఎకరాల్లోపే రైతు భరోసా ఖాతాల్లో జమ అయ్యాయని, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని దానికి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో వీర్లగడ్డతండా మాజీ సర్పంచ్ సంధ్య, రాములునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ దేశ్య బాలు, మనాది పురుషోత్తం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమావత్ చంద్రమౌళి, మాజీ వార్డు సభ్యులు రమావత్ బీమా, జటావత్ రమేష్, కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు. అనుముల మండలంలోని వీర్లగడ్డతండాకు చెందిన పలువురు ఎమ్మెల్సీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో కాంగ్రెస్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నేనావత్ అశోక్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు రమావత్ జలంధర్ తదితరులు ఉన్నారు.

పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఎం



త్రిపురారం: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

హాలియా, మార్చి 24(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి అవుతా సైదులు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ అధికారులకు సోమవారం వినతిపత్రం అందజేశారు. 48వ సర్వేలో ఉంటున్న పేదలకు తక్షణమే ఇళ్ల పట్టాలు మంజూరు చేసి రోడ్లు, డ్రైనేజీ, కరెంటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మునిసిపాలిటీ పరిధిలో ఉన్న పేదలకు కూడా ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రెబెల్లి వెంకటేశ్వర్లు, శ్రీను, అంజి, ఈదయ్య, లింగయ్య, వెంకటమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: గ్రామాల్లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని బుగ్గబావిగూడెంలో పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో సర్వే నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో డ్రైనేజీ సరిగా లేకపోవడంతో డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్వాయి రాంరెడ్డి, వడ్డెగాని సైదులు, రెమడాల భిక్షం, శీలం పద్మ, అనిరెడ్డి మాధవి, సుకన్య పాల్గొన్నారు.

త్రిపురారం: మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. సీపీఎం ప్రజాపోరుబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మండలంలోని మునగబాయిగూడెం నుంచి ముకుందాపురం వరకు, త్రిపురారం నుంచి రాగడప, బడాయిగడ్డ నుంచి వయా బెజ్జికల్, త్రిపురారం వరకు ఆర్‌అండ్‌బీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దైద శ్రీను, కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, భిక్షం, రెమడాల రామచంద్రు, కోటయ్య, మధు, సోమమ్మ పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): క్రీడల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. పట్టణంలోని క్లియోస్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐపీఎల్ క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన ఎమర్జింగ్ మైగ్రేషన్ లెవన్ జట్టును ఆయన అభినందించారు. క్రీడాపోటీలు మధ్య సత్సంబంధాలు పెంచుతాయన్నారు. నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఐపీఎల్ తరహా టోర్నీ నిర్వహించిన అకాడమీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో గుడిపాటి నవీన్, మారబోయిన రామకృష్ణ, కావలి వెంకన్న, మల్లిఖార్జున్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూములను పరిరక్షించాలి

మిర్యాలగూడ టౌన్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): దామరచర్ల మండలంలోని అటవీ భూములను పరిరక్షించాలని బీసీ, ఎస్సీ యువజన సంఘాల నాయకులు పగిడి జీడయ్యయాదవ్, తాళ్లపల్లి సురేష్ కోరారు. నల్లగొండలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. అటవీ భూములు యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయన్నారు. విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసినా స్పందించకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సైదానాయక్, ప్రవీణ్, రాజు, ప్రణీత్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి కృషి

వేములపల్లి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని పీఏసీఎస్ చైర్మన్ జడరాములుయాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. వేములపల్లి సహకార సంఘం ఎఫ్‌టీవో సంఘంగా గుర్తించిందన్నారు. దీని ద్వారా స్థానిక రైతులు సుమారు 750 నుంచి 1500 మంది రైతులు రూ.1000చొప్పున సభ్యత్వం తీసుకోవడం ద్వారా సంఘం అభివృద్ధి చెందడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి రైతుల అభివృద్ధి కోసం రూ.3కోట్ల వరకు రుణం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సీఈవో బి. రవీందర్‌రావు, వైస్ చైర్మన్ వల్లపుదాసు పద్మ, డైరెక్టర్లు నారాయణ, శ్రీలత, చిర్ర సాంబమూర్తి, మాలి శంకర్‌రెడ్డి, బట్టు మాధవరెడ్డి, బనావత్ బాలునాయక్, పాపయ్య పాల్గొన్నారు.

ఇదెట్టా?

(5వ పేజీ తరువాయి)

266లో ఏర్పాటు చేసిన వెంచర్‌కు 2021లో ఇచ్చిన నక్షాలో రెండు రకాల రోడ్లు ఉన్నాయని సూచించిన జిల్లా ల్యాండ్ సర్వే విభాగం అధికారులు, 336 సర్వేనెంబర్‌లో చేసిన వెంచర్‌కు 2024లో ఇచ్చిన నక్షాలో ఒకే రోడ్డు ఉన్నట్లు చూపారు. 266 సర్వేనెంబర్‌లో 266/లు లో ఉన్న 20గుంటల భూమి వెంచర్‌కు ఇవ్వలేదని, తమ భూమిని అక్రమమార్గంలో వెంచర్ నిర్వాహకులు కలిపేసుకున్నారని, వారితో కుమ్మక్కవడం వల్లే ల్యాండ్ సర్వే విభాగపు అధికారులు ఇలా తమ భూమి నుంచి రెండో రోడ్డు వెళ్తోందని నక్షాలో పేర్కొన్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ల్యాండ్ సర్వే విభాగపు అధికారి ఇంకో వెంచర్‌కు నక్షా ఇచ్చిన సమయంలో ఒకే రోడ్డు సూచించారని, వెంచర్ నిర్వాహకుల ప్రయోజనాల కోసం లేని రోడ్డు సృష్టించారని, తమకు న్యాయం చేయాలని బాధితులు కలెక్టర్‌కు విన్నవించారు. వాస్తవానికి ఇక్కడ రెండో రోడ్డు లేనేలేదు. 20గుంటల భూమి హద్దులు దాటాక ఈ రోడ్డు ఉన్నట్లు ఎక్కడా రికార్డుల్లో నమోదు కాకపోవడమే సర్వే విభాగం తప్పుడు నివేదిక ఇచ్చినట్టు తెలుతోంది. ఈ భూమి కోసం హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా, సమాధానంగా సమర్పించిన అఫిడవిట్లలోనూ ఒకే రోడ్డు సూచించారని, ఇక్కడ మాత్రం వెంచర్ నిర్వాహకుల కోసం లేని రోడ్డును నక్షాలో పొందుపరచారని బాధితులు గొల్లపూడి జర్మియాస్, జోసఫ్ ఆరోపిస్తున్నారు.

20గుంటల భూమి కోసం ధరణిలో డబుల్ రిజిస్ట్రేషన్లు

సర్వేనెంబర్ 266/లులో 20గుంటల భూమి ఆర్వోఆర్-1ఏ రికార్డు ప్రకారం గొల్లపూడి రాజయ్య వారసుడు పాపయ్య పేరున అనువంశిక ఆస్తిగా నమోదైంది. 2018-19వరకు అదే పేరు పహాణీలో ఉంది. 2018-19లో ధరణి పోర్టల్ పహాణీల్లోనూ పట్టాదారుడిగా గొల్లపూడి పాపయ్య పేరుతోనే ఉండగా, డిజిటల్ సంతకం మాత్రం పెండింగ్‌గా నమోదైంది. అప్పటికే పాపయ్య మృతిచెందడంతో డిజిటల్ సంతకం కాలేదు. అప్పటికే ఈ ప్రాంతంలో రియల్‌ఎస్టేట్ దూకుడుమీద ఉండడంతో ఈ భూమిచుట్టూ ఉన్న భూమిని సేకరించిన రియల్ వ్యాపారులు దీనిపై భూమిపై కన్నేసి వారసులను సంప్రదించారు. వారు విక్రయించేది లేదని తేల్చిచెప్పడంతో అడ్డదారుల్లో స్వాధీనంచేసుకునే ప్రయత్నం చేశారు. అందులో భాగంగా 2020లో పాపయ్య కుమార్తె లిల్లీగ్రేస్ పేరున ఈ భూమిని మారుస్తూ ధరణిలో నమోదు చేశారు. ఆ తదుపరి వెంటనే 2020 జూన్‌లో లిల్లీగ్రేస్ నుంచి రియల్ వ్యాపారులు ఈ భూమికి సంబంధించి ఏజీపీఏ పొందగా, దీనికి వ్యతిరేకంగా ఇతర వారసులు గొల్లపూడి శౌరయ్య, గొల్లపూడి జర్మియాస్, గొల్లపూడి జోసఫ్ తదితరులు నల్లగొండలోని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆశ్రయించారు. సదరు భూమి లావాదేవీ నిలిపివేయాలని కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. 2020, మార్చి 10వరకు ఇంజక్షన్ ఆర్డర్ ఉండటంతో ఈ భూమిపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించవద్దని కోరుతూ తహసీల్దార్‌కు వారసులు వినతిపత్రం ఇచ్చారు. దీన్ని పరిగణనలోకి తీసుకోకుండా తహసీల్దార్ తిరిగి 2020 డిసెంబరులో లిల్లీగ్రేస్ నుంచి ఇద్దరు రియల్ వ్యాపారులకు ధరణి పోర్టల్‌లో పట్టామార్పిడి చేశారు. విషయం తెలుసుకున్న గొల్లపూడి జర్మియాస్ తదితరులు అప్పటికీ ఈ పట్టామార్పిడిని రద్దు చేయాలని, సర్వే నెంబర్‌ను బ్లాక్‌లో ఉంచాలని మళ్లీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. 2021లో బీసం నరసింహ పేరున ఉన్న ఇదే భూమిలోని 10గుంటలను వాజిద్ పేరున అప్పుడు బాధ్యతల్లో ఉన్న మరో తహసీల్దార్ పట్టా మార్పిడి చేశారు. పట్టాలో బైనెంబర్ ఉండగా, కొత్త పట్టాలో దాన్ని పొందుపరచాల్సి ఉండగా, ఈ విషయాన్ని విస్మరించి, ఒక సందర్భంలో హైఫన్ పెట్టి వదిలేయగా, మరో సారి ఖాళీ బ్రాకెట్ వేసి వదిలేశారు.

పరీక్షా కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలి



దేవరకొండ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, కృష్ణవేణి పాఠశాల పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ సంతోష్‌కిరణ్ సీఐ నర్సింహులుతో కలిసి సోమవారం తనిఖీ చేశారు.

చింతపల్లి: మండలకేంద్రంలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ రమాకాంత్‌శర్మ సోమవారం తనిఖీ చేశారు. మూడు కేంద్రాల్లో 329 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

కొండమల్లేపల్లి వైద్యాధికారి ఉషారాణికి అవార్డు



దేవరకొండ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి సేవలు అందించిన కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ఉషారాణికి జిల్లా వైద్యాధికారి ఉత్తమ అవార్డును సోమవారం అందజేశారు. క్షయవ్యాధి నివారణకు తీసుకోవలసిన చర్యలపై ఉషారాణితోపాటు సిబ్బంది విస్తృతంగా అవగాహన కల్పించారు. అందుకుగాను పీహెచ్‌సీ డాక్టర్ ఉషారాణికి అవార్డు అందజేశారు. ఉషారాణిని సిబ్బంది అభినందించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డికి సన్మానం

తిరుమలగిరి(సాగర్), మార్చి 24(ఆంధ్రజ్యోతి): రెండోసారి బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డిని సోమవారం నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్‌నాయక్, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నెనావత్ శంకర్‌నాయక్, నాయకులు శ్రీనునాయక్, జానునాయక్, కోటినాయక్, దేవ్‌నాయక్ పాల్గొన్నారు.

నేడు ఉగాది పంచాంగం ఆవిష్కరణ

దేవరకొండ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): దేవరకొండలోని కోదండా రామాలయంలో ఈ నెల 25వ తేదీన తెలుగు సంవత్సరాది ఉగాది పండగను పురస్కరించుకొని పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బ్రహ్మణ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కుర్మేడి రవి ప్రకాష్‌శర్మ, కార్యనిర్వాహకులు వైద్యుల కృష్ణమూర్తి శర్మలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మణసంఘం సభ్యులందరూ పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి హజరుకావాలని కోరారు.

ల్యాబ్ టెక్నీషియన్ అంజయ్యకు అవార్డు



నాగార్జునసాగర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న అంజయ్యకు ఉత్తమ టెక్నీషియన్ అవార్డు లభించింది. అంతర్జాతీయ టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎంహెచ్‌వో శ్రీనివాస్, టీబీ నివారణ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణకుమారి నుంచి ఆయన అవార్డును అందుకున్నారు.

ముత్యాలమ్మ అనుగ్రహం పొందాలి

చింతపల్లి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): సమాజంలోని ప్రతి ఒక్కరూ ముత్యాలమ్మ అనుగ్రహం పొందాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. మండలంలోని కుర్మేడ్‌లో ముత్యాలమ్మ బ్రహ్మోత్సవాల్లో పూజలు చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కంకణాల వెంకట్ రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, వింజమూరి రవి, నాదిరి రమేష్, పులిరాజ్‌గౌడ్, నరసింహ పాల్గొన్నారు.

దశమాతాదేవీ వ్రతం

చింతపల్లి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మార్వాడి కులదైతగా పూజించే దశమాతాదేవి వార్షికోత్సవ వ్రతం సందర్భంగా సోమవారం వెంకటేశ్వరనగర్ శివాలయంలో మహిళలు వైభవంగా పూజలు చేశారు. దేవికి సామూహిక కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మొకిరాల శ్రీకాంత్ శర్మ, వైద్యుల ప్రవీణ్‌శర్మ, మార్వాడి భక్తులు మీరా దేవి, రాధాదేవీ, నిర్మల, మమత, సీతాదేవీ, పాల్గొన్నారు.

సామూహిక వన భోజనం: మండలంలోని వెంకటేశ్వరనగర్ పద్మశాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పోలేపల్లిరాంనగర్‌లో గల మామిడి తోటలో సామూహిక వనభోజనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరూ ఆనందోత్సాల మధ్య చెట్ల కింద భోజనం చేశారు.